నేటి దినపత్రిక

# సూర్య

ఉత్తరాంధ్ర

గురువారం
30-11-2023
పేజీలు 8

విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం

విజయనగరం
శ్రీకాకుళం



## సింహాచలంలో వైభవంగా వరుణయాగం

### పవిత్ర జలాలతో త్రిపురాంతకస్వామికి అభిషేకం



**సింహాచలం, నవంబర్ 29, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని సింహగిరిపై వరుణ యాగం అత్యంత వైభవంగా చేపట్టారు.. ఈ మేరకు బుధవారం సింహాచలేశుని ఆలయ క్షేత్ర పాలకుడు శ్రీ త్రిపురాంతక స్వామివారి దేవాలయంలో స్వామివారికి అష్టోత్తర శతకలశాభిషేకం నిర్వహించారు. ముందుగా విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనం జరిపించారు. వైదికులంతా గంగధారకు వెళ్లి పవిత్ర జలాలను తీసుకువచ్చి మూలవిరాట్ నీ అభిషేకించారు. స్వామివారికి అర్చన చేసి వైదికులు, అధికారులు మరోసారి గంగధారకు వెళ్లి పూర్ణకలశతో ప్రకృతి జలాలను తీసుకువచ్చి త్రిపురాంతకుడ్ని అభిషేకం చేశారు. మంగళ నీరాజనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఈఓ ఎస్.శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ ఈ యాగము తో మిగతా 2లో

## కురుపాం సాధికార బస్సుయాత్ర విజయవంతం

### అడుగడుగునా ప్రజలు కార్యకర్తలు శ్రేణుల కేరింతలు
### మరో పదేళ్లు వైయస్సార్సీపి అధికారం
### ఖాయం అన్న మంత్రులు ఎమ్మెల్యేలు
### సభ విజయవంతం పై ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి హర్షాతిరేకం



పార్వతీపురం, నవంబర్29, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకొని అనునిత్యం ప్రజల్లో ఉంటూ ఎమ్మెల్యేలు మంత్రులు ప్రజల కష్టసుఖాలను దగ్గరగా చూసి వారి ఆకాంక్షలు నెరవేరేలా అడుగులు వేయాలని ఆదేశిస్తూ పిలుపునిచ్చిన వైయస్సార్ సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమం కురుపవు నియోజకవర్గంలో కనీవిని ఎరుగని రీతిలో విజయవంతం అయింది. గిరిజన రైతాంగం పంటల పనులు వ్యవసాయ కూలీల రోజువారి దినసరి కార్యక్రమాలను సైతం పక్కన పెట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్ల మరింత ముఖ్యంగా ప్రజల నేత కృప నియోజకవర్గ ప్రజల అభిమాన నాయకురాలు ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి పట్ల ఉన్న అమితాశక్తి గౌరవంతో వేలాదిగా కార్యకర్తలు నాయకులు ప్రజలు తరలిరాగా చేపట్టిన సామాజిక సాధికార యాత్ర విజయవంతం అయినట్లు అన్ని వర్గాల ప్రజలు చర్చించుకున్నారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా సామాజిక సాధికార బస్సు యాత్ర బుధవారం కృప నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి అధ్యక్షతన మన్యం జిల్లా పార్టీ అధ్యక్షులు పరీక్షిత్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉప ముఖ్యమంత్రులు పీడిక రాజన్న దొర, బూడి ముత్యాల నాయుడు, ఎంపీలు బెల్లాన చంద్రశేఖర్, గొడ్డేటి మాధవి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు వి కళావతి, అలజంగి జోగారావు, కంబాల జోగులు, సంపంగి వెంకట చిన్నప్పలనాయుడు, కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్, దిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్ తదితరులు వేదిక నుండి మాట్లాడుతూ గత నాలుగున్నర ఏళ్ల లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకు వచ్చిందని గత ఎన్నికల సీఎం జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలలో శత శాతం హామీలను నెరవేర్చడమే కాకుండా ప్రకటించని ఎన్నో పథకాలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి దేశంలోనే సీఎం జగన్ సంక్షేమ ముఖ్యమంత్రిగా ఘనత సాధించారని గుర్తు చేశారు. నా బిసి నా ఎస్సీ నా ఎస్టి నా మైనారిటీ అన్న నూతన నినాదంతో సీఎం జగన్ ప్రజల హృదయాలను అన్ని వర్గాల మండలాలను పొందారని నేడు దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయను సాహసం ఆర్థిక సంక్షోభాలను మిగతా 2లో

## బీచ్‌లో రెండో రోజూ నేవీ విన్యాసాల రిహార్సల్స్

### అబ్బుర పరిచిన నేవీ విన్యాసాలు



విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్ : ఆర్కే బీచ్‌లో నేవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెండో రోజైన బుధవారం కూడా రిహార్సల్స్ నిర్వహించారు. ఈ నెల 4వ తేదీన ఆర్కే బీచ్ వేదికగా నేవీ దినోత్సవం జరుగనుంది. ఆ రోజు కోసం రిహార్సల్స్‌ను మంగళవారం ప్రారంభించారు. బుధవారం కొన్ని కీలక విన్యాసాలను చేపట్టారు. ఈ విన్యాసాలను చూసిన సామాన్య ప్రజలు ఒకింత సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారు. స్పీడ్ బోట్లతో సముద్రంలోకి వెళ్లడం...మువ్వన్నెల రంగులతో సముద్రంలో బాంబులు పేల్చడం...పెద్ద తుపాకీలతో తీరంలో గస్తీ నిర్వహించడం...తీరంలోనే యుద్ధ విన్యాసాలు చేయడం వంటి సంఘటనలతో బీచ్ యుద్ధ వాతావరణం తలపించింది. ఈ సంఘటనలను స్వయంగా చూసిన సామాన్య ప్రజలు నేవీ డే రోజు మరెంత చూడ చక్కగా చేస్తారోనన్న ఉత్కంఠతో నిరీక్షిస్తున్నారు. నేవీ డే విన్యాసాలకు తక్కువ సమయమే ఉండడంతో అందరిలోనూ ఆసక్తి పెరుగుతోంది.

## పోలీస్ తనిఖీ తర్వాతే అద్దెకివ్వండి..!

### అనుమానితులకు ఇల్లిచ్చి నష్టపోకండి
### గంజాయి స్వాధీనం సందర్భంగా పోలీస్ కమిషనర్ రవి శంకర్



**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్ :** అద్దెకు ఇళ్లు ఇచ్చేటప్పుడు వారి పూర్తి వివరాలు తెలుసుకోకుండా ఇవ్వొద్దని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవి శంకర్ హెచ్చరించారు.నగరంలోని రెండవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో అచ్చమ్మ పేట వద్ద అక్రమంగా గంజాయి నిల్వ చేసి, ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్లు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆ ప్రాంతంలో బుధవారం రెండవ పట్టణ పోలీసులు విస్తృత గాలింపు చర్యలు చేపట్టి మనోరమ థియటర్ సమీపంలో సాయిబాబా గుడి వద్ద ఓ ఇంటిలో 7 బ్యాగుల్లో 99 ప్యాకెట్ల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయిని ఇక్కడ నుంచి రవాణా చేయడానికి సిద్ధంగా ఉంచినట్లు గుర్తించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రవి శంకర్ సంఘటన స్థలంలో మీడియాతో మాట్లాడుతూ నగరంలో ఎవరికైనా ఇంటిని అద్దెకు ఇచ్చే సమయంలో వారి యొక్క పూర్తి సమాచారంతో పాటుగా ఫోటో ఐడి కార్డ్ తప్పనిసరిగా తీసుకోవడంతో పాటూ పోలీస్ వెరిఫికేషన్ చేసుకొని అద్దెకు ఇవ్వడం సురక్షితమన్నారు. గతంలో పెందుర్తి , గాజువాక ఏరియాలలో గంజాయి పంపిణీ కేంద్రముగా ఉన్న రెండు ఇళ్లను పట్టుకొని ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ నందు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఇళ్లలో పనివారి గా, వాచ్ మెన్ గా అపరిచితులను పెట్టుకోవలసివచ్చినపుడు పోలీస్ వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు. అలాగే అద్దెకు ఇళ్లను ఇచ్చిన తరువాత వారిపై మీకు ఏవిధమైన అనుమానం కలిగినా లోకల్ పోలీస్ స్టేషన్ కు గానీ , సీపీ వాట్సాప్ నంబర్ కు 9493336633, పోలీసు హెల్ప్ లైన్ 112 కు గానీ తెలియజేయాలని తెలిపారు. ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ నందు కేసు నమోదు చేసి సుమారు 200 కేజీలు గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, నిందితులు పరారీలో ఉన్నట్లు గుర్తించి, ఇంటి యజమానులు వద్ద సదరు నిందితులు కోసం ఆరా తీయగా వారికి సంబంధించిన ఎటువంటి సమాచారం తమ వద్ద లేదని చెప్పారని వెల్లడించారు. అలాగే వారి యొక్క ఫోటో కార్డ్స్ కూడా తీసుకోలేదని తెలిపారు. ఎటువంటి వివరాలు తీసుకోకుండా ఇంటిని అద్దెకు ఇచ్చి గంజాయి అక్రమ రవాణాకు కారణమయినందుకు సదరు ఇంటిని ఎన్.డి.పి.ఎస్ యాక్ట్ నందు సీజ్ చేయడం జరిగిందన్నారు. సంఘటన స్థలాన్ని డీ.సీ.పీ-1 కే. శ్రీనివాసరావు, డి.సి.పి-2 కె.ఆనంద రెడ్డిలతో మిగతా 2లో

## రుషికొండ తవ్వకాలపై విచారణ కోసం కమిటీని నియమించిన కేంద్రం..!

### నెల రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం



**విశాఖపట్నం, నవంబర్ 29, మేజర్‌న్యూస్ :** రుషికొండలో జరిగిన అక్రమ తవ్వకాల అక్రమాలను అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. నిపుణుడు గౌరప్పన్ ఆధ్వర్యంలో మొత్తం 5 గురు సభ్యులతో కమిటీని నియమించింది. ఈ కమిటీ సభ్యులుగా కోస్టల్ మేనేజ్‌మెంట్ ప్రతినిధిని నియమించింది. ఈ అధికారుల బృందం రుషికొండను సందర్శించి నష్టం అంచనా వేయాలని కేంద్రం ఆదేశించింది. రెండు వారాల్లో విశాఖకు వెళ్లి రుషికొండలో జరిగిన వాస్తవ తవ్వకాలను అంచనావేయాలని ఆదేశించింది. కమిటీకి నెలకోజుల కాల పరిమితి విధించింది. హైకోర్ట్‌లో బుధవారం రుషికొండపై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈ ఉత్తర్వులను జారీ చేసింది. ఇప్పటికే పలు కమిటీలు రుషికొండ అక్రమ తవ్వకాలపై తమ తమ నివేదికలను ఆయా శాఖలకు అందజేశాయి. తాజాగా హైకోర్టు ఆదేశాలతో కేంద్రం మరో సారి ఉన్నత విచారణకు ఆదేశాలు జారీ చేసింది.

## గడువులోగా ఇల్లు పూర్తి కావాల్సిందే

### గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదీన్

**శ్రీకాకుళం,నవంబర్29,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న పేదలందరికీ ఇళ్ళు పథకం గడువులోగా పూర్తి కావాల్సిందేనని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి మహమ్మద్ దివాన్ మైదీన్ అన్నారు.బుధవారం శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి గృహనిర్మాణ అధికారుల సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కలెక్టర్ తో కలిసి వివిధ మండలాల ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్య సాధనలో వెనుకంజ వేసే సిబ్బంది, ఇంజినీరింగ్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్రంలో గృహనిర్మాణ ప్రగతిలో శ్రీకాకుళం జిల్లా మూడవ స్థానం నుంచి నాల్గవ స్థానం వచ్చిందని అన్నారు. పారదర్శకంగా సేవలు అందించటంలో గృహనిర్మాణ శాఖ అగ్రస్థానంలో ఉంటుందన్నారు. మెగా హౌసింగు డ్రైవ్ లో గృహాల నిర్మాణం పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో సచివాలయం వారీగా ఇంజనీరింగు అసిస్టెంట్లకు లక్ష్యం కేటాయించడమైనదని,




లక్ష్యాలు పూర్తిచేయుటకు మండల ప్రత్యేక అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, హౌసింగ్, విద్యుత్ శాఖ అధికారులు, మునిసిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి లక్ష్యాన్ని ఇచ్చిన గడువులోగా పూర్తిచేయాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం జరగకుండా అవసరమైన సామాగ్రిని ముందస్తుగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి అవసరమైన మిగతా 2లో

### ఇంటర్ విద్యార్థినిపై

## లైంగిక దాడి

### కేసు నమోదు చేసిన ద్వారకా పోలీసులు

**విశాఖపట్టణం, నవంబర్ 29, మేజర్‌న్యూస్ :** ఇంటర్ విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై ద్వారకా పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వివరా లిలా ఉన్నాయి. రామాటాకీస్ రోడ్డులో ఉన్న సంజీవి జూనియర్ కళాశాల లో ఓ మైనర్ బాలిక ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది అదే కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్‌గా పని చేస్తున్న వెంకట నాయుడు అనే వ్యక్తి సదరు బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకున్నాడు అనంతరం ఆమెకు నగ్నంగా ఉన్న వీడియోస్ ఫొటోల్నీ తరచూ పంపించి అసభ్యంగా ప్రవర్తించే వాడు దీంతో బాలిక ఈ విషయాన్ని ఆమె తన తల్లిదండ్రుల దృష్టికి తీసుకు వెళ్లింది మంగళవారం వారు పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితుడిపై ఐపీసీ 323, 354ఏ, 509,11రెడ్‌విత్12,21సెక్షన్ల మిగతా 2లో

## ఓటింగ్ ను ప్రభావితం చేసే అంశాలను గుర్తించండి

### దుర్బలమైన (వల్నరబిలిటి) అంశాల మాపింగ్ పై శిక్షణ
### ఎన్నికలకు సంబంధించిన ప్రతి డాక్యుమెంట్‌ను చదవాలి
### విజయనగరం జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి



విజయనగరంబ్యూరో నవంబరు 29:(మెజర న్యూస్): ఓటింగ్ ప్రక్రియకు అవరోధం కలిగించే వ్యక్తులను, ప్రాంతాలను, గ్రామాలను, పోలింగ్ స్టేషన్లను , నియోజకవర్గాల వారీగా గుర్తించి మాపింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన ఎన్నికల క్యాలెండరు ప్రకారం ఎన్నికల నోటిఫికేషనకు 6 నెలల ముందు నుండే సంసిద్ధత పై పలు శిక్షణా కార్యక్రమాలు ఉంటాయని, అందులో భాగంగానే వల్నరబిలిటి మాపింగ్ పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో వల్నరబిలిటి మాపింగ్ పై సెక్టరల్ అధికారులకు, సెక్టరల్ పోలీస్ అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాలననుసరించి స్వేచ్ఛాయుతమైన ఎన్నికల నిర్వహణ కోసం ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత ఎన్నికలకు తక్కువ సమయం ఉంటుంది కావునా ముందే ఈ సంసిద్ధతా కార్యక్రమాలు పూర్తి చేసుకోవాలని అన్నారు. వల్నరబిలిటి ని ముందుగా అర్థం చేసుకోవాలని, పోల్ డే, ప్రీ పోల్ డే, పోస్ట్ పోల్ బాధ్యతలను పూర్తిగా తెలుసుకోవాలన్నారు. వల్నరబిలిటి లో ఓటర్లను భయ భ్రాంతులకు గురి చేసే అంశాలను, వత్తిడిని పెంచే అంశాలు, గత సంఘటనలు, రాజకీయ పక్షాల తీరు, ఓటర్ల కులం పై ప్రభావితం , బైండ ఓవర్ కెసు లు, ఆయుధాల డిపాజిట్, మైగ్రెటెడ పాప్యులేషన్ , మరీ ఎక్కువ, మరీ తక్కువ శాతం ఓటింగ్ అయిన పోలింగ్ బూత్ లు వీటన్నిటి వివరాలను నిర్దేశిత ఫార్మాట్ లలో రూపొందించి పంపాలన్నారు. వీటి ఆధారంగానే ఎన్నికల సిబ్బంది, పోలీస్ డిప్లాయ్మెంట్ ఉంటుందని, ఈ వివరాలన్నీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. డిసెంబర్ 5,6 తేదీలలో అన్ని నియోజకవర్గాల్లో జాయింట్ తనిఖీ చేసి 6 వ తేదీన నివేదికలు సమర్పించాలని తెలిపారు. గతంలో ఎన్నికల నిర్వహణ లో పాల్గొన్నప్పటికీ , ఎప్పటికప్పుడు నిబంధనలు మారుతూ ఉంటాయని, ప్రతి డాక్యుమెంట్ ను క్షుణ్ణంగా చదువుకోవాలని తెలిపరు. ఎన్నికల కమిషన్ నిబంధనలను మాత్రమే పాటించాలని, స్వంత ఆలోచనలు, తెలివి తేటలు పనికిరావని, ఉహగానాలతో నివేదికలు తయారు చేయకూడదని సూచించారు. ఈ నివేదికలు పంపేటప్పుడు పోలీస్, రెవిన్యూ, ఎన్నికల అధికారుల మధ్య సమన్వయం ఉండాలని అన్నారు. ఈ వివరాలను పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు గానీ, మీడియా కు గానీ ఇవ్వకూడదని, ఎన్నికల కమిషన్ సూచించినపుడే ఇవ్వాలని తెలిపారు. జిల్లా ఎస్.పి దీపిక మాట్లాడుతూ స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ కోసం వల్నరబిలిటి మాపింగ్ చేయాలని, హెచ్ సి నుండి ఆ పైన ఉన్న కాడర్ వాళ్ళను సెక్టరల్ అధికారులుగా నియమించడం జరిగిందని, ఒక్కో సెక్టార్ కు 10 నుండి 12 పోలింగ్ స్టేషన్లు మిగతా 2లో

### అవినీతి మత్తులో...

## పక్కాగా అక్రమ ప్లానింగ్!

### -'గ్రేటర్' జోన్-5లో అర్థరాత్రి అక్రమ నిర్మాణాల జోరు
### -తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ యంత్రాంగం
### -చేతులుమారుతున్న అక్రమ నిర్మాణాలు జోరు
### -కానరాని అక్రమ భవన నిర్మాణాల నియంత్రణ బృందాలు




(సూర్య ప్రతినిధి-విశాఖపట్నం)

'గ్రేటర్'లో అవినీతి ప్లానింగ్‌తో కమిషనర్ కళ్ళకు గంతలు కట్టేస్తున్నారు. ఎక్కడ చూసినా.. అక్రమ నిర్మాణాలే. జీవీఎంసీ జోన్-5లో అవినీతి ప్లానింగ్ జోరు పెరిగింది. క్షేత్ర స్థాయి ప్లానింగ్ సెక్రటరీ నుంచి ఉన్నత స్థాయి వరకూ అవినీతి కూపంలో చిక్కుకొని పోతున్నారు. టౌన్ ప్లానింగ్ నిబంధనలను సైతం భేఖాతర్ చేస్తూ.. అక్రమ నిర్మాణాల్లో భాగస్వామ్యమవుతున్నారు. మరో పక్క రాజకీయ వత్తిడి కూడా అధికంగా వున్నప్పటికీ.. ఆ రాజకీయ వత్తిడి అంటూ... టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది మరింత ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదనపు అంతస్తులు నిర్మాణం చేయాలంటే... ఒక అదనపు అంతస్తుకు ప్యాకేజీ పేరిట లక్షలాది రూపాయలు జేబుల్లో వేసుకుంటున్నారు. 50 లేదా 60 గజాల్లో చిన్నపాటి నిర్మాణం జరుపుకుంటే.. ప్లానింగ్ సెక్రటరీ నుంచి బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్, టీపీఎ, టీపీఓ వరకూ... ఆ పేదొడి కంటిమీద నిద్ర లేకుండా చేయడం పరిపాటిగానే మిగతా 2లో






## సింహాచలంలో వైభవంగా వరుణయాగం

(మొదటి పేజీ తరువాయి)

విస్తారము గా వర్షాలు కురవాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు..అంతే కాకుండా కార్తీక మాసం లో వరుణ యాగం చేపట్టడం ఎంతో శుభ పరిణామన్నారు. త్రిపురాంతక స్వామి ఆలయంలో జరిగే అన్ని ఉత్సవాలలో భక్తులును మరింతగా భాగ స్వామ్యం చేయాలన్నారు. అయా పూజా కార్యక్రమాలలో ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీను బాబు, బయ్యవరపు రాధ,ఏఈఓలు పి నరసింగరావు, నారసింహరాజు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు రమణమూర్తి ద్వయం, వేద పండితులు సురేష్, సుబ్రహ్మణ్యం , వేద పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

## పోలీస్ తనిఖీ తర్వాతే అద్దెకివ్వండి..!

(మొదటి పేజీ తరువాయి)

కలిసి సీపీ స్వయంగా పరిశీలించి, ఇంటిలో నిల్వ చేసిన గంజాయి బ్యాగులను పరిశీలించి, గంజాయి ఏయే ప్రాంతాలకు తరలిస్తున్నదీ, ఎక్కడ నుండి తీసుకొచ్చినది, నిందితులను పట్టుకోవడం, ఇతర విషయాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని అధికారులను ఆదేశించారు. కొరియర్ మరియు పార్సెల్ సర్వీసెస్ వారు తమ వద్దకు వచ్చిన ప్యాకెజస్ ను తప్పనిసరిగా తనిఖీ చేసిన తరువాత మాత్రమే ఇతర ప్రాంతాలకు పంపాలని, ఒకవేళ గంజాయి దొరికితే పోలీసులకు తెలియజేయాలనీ, పోలీసుల తనిఖీలలో గంజాయి దొరికితే సదరు కొరియర్ మరియు సర్వీసెస్ పైన కూడా చట్ట ప్రకారం కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించాం

## కురుపాం సాధికార బస్సుయాత్ర విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

సైతం పక్కనపెట్టి పేదల సంక్షేమ పథకాలకు ఎన్ని అడ్డంకులు ఎదురైన నెల తొక్కుకొని ముందు నా ప్రజలు తర్వాతే మిగిలినదంతా అంటూ వారి సంక్షేమం కోసం నిలబడ్డారని ఆ ధైర్యంతోనే నేటికీ ప్రజల ముందుకు ఎన్నికల ముందర ధైర్యంగా ఓటును అడగగలుగుతున్నామని మరో 10 ఏళ్లపాటు వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ఎటువంటి డోకా లేదని రాబోయే ఎన్నికల్లో మరింత మెజారిటీ సీట్లతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా పలికారు. జిల్లా పార్టీ అధ్యక్షులు పరీక్షిత్ రాజ్ మాట్లాడుతూ దేశ చరిత్రలో సీఎం జగన్మోహన్ రెడ్డి పాలన సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అన్ని వర్గాల సంక్షేమం కోసం పథకాలను అందుబాటులోకి తెచ్చిన సీఎం జగన్ ను మరో మారు ఆశీర్వదించాలని మా కుటుంబాన్ని సొంత కుటుంబ సభ్యులు ఆదరించక పోయిన గురుపార్ నియోజకవర్గ ప్రజలు మా దంపతులను అక్కున చేర్చుకొని మేమున్నామంటూ మమ్మల్ని ఈ స్థితిలో నిలబెట్టి ఆదరించినందుకు సర్వ వేళల సర్వ అవస్థలలో ప్రజలందరికీ రుణపడి ఉంటామని ప్రజల నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయక కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు నియోజకవర్గ ప్రజల సేవకే ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి నేను అంకితం అవుతామని హామీ పలకడంతో సభ ఒక్కసారిగా కేరింతలతో దద్దరిల్లిపోయింది. సభకు అధ్యక్షత వహించిన పుష్పశ్రీవాన్ని మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి నాడు నేడు, ఆరోగ్యశ్రీ, రైతు భరోసా, అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, డ్వాక్రా అక్కచెల్లెళ్లకు వడ్డీ రుణమాఫీలు తదితర ఎన్నో పథకాలను అమల్లోకి తేవడమే కాకుండా తూతూ మంత్రపు ప్రకటనగా కాకుండా క్షేత్రస్థాయిలో వాటి పనితీరు ఫలితాలు ప్రజలకు చేరి లబ్ధి పొందేలా సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన చర్యలు సదా మమ్మల్ని నియోజకవర్గాలలో ప్రజలు ఆశీర్వదించే విధంగా ముందుకు వెళ్తున్నామని సీఎం జగన్ కను సన్నాల్లో కృప నియోజకవర్గాన్ని రానున్న కాలంలో మరింత అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని ఇప్పటికే ఎన్నో అభివృద్ధి సుస్థిర సంక్షేమ కార్యక్రమాలు నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని గతంలో ఎన్నడూ లేని మాదిరి మారుమూల గిరిజన ప్రాంతాలకు సైతం రోడ్ల సౌకర్యము వైద్య సౌకర్యము విద్య సౌకర్యము అందుబాటులో ఉన్నాయంటే అది వైఎస్ఆర్సిపి ప్రభుత్వ చలువే నని గుర్తు చేశారు. మరింత అభివృద్ధి సంక్షేమం కోసం రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి నా ప్రజలంతా మద్దతు పలికి ఆశీర్వదించాలని మరో మరో అవకాశం కల్పించాలని కోరుకుంటూ ముగించారు. సభ ఆది నుండి అంతం వరకు ఎక్కడ ప్రజలు విసుగు చెందక వక్కల ఉపన్యాసాలను శ్రద్ధగా విని మద్దతు పలకడంతో నిర్వాహకులు హర్షాభిరేకాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు శ్రేణులు అధిక సంఖ్యలో నియోజకవర్గ ప్రజలు పాల్గొన్నారు.

## ఓటింగ్ ను ప్రభావితం చేసే అంశాలను గుర్తించండి

(మొదటి పేజీ తరువాయి)

పర్యటించి అన్ని వర్గాల నుండి ఓటింగ్ కు అవరోధం కలిగించే అంశాలను క్షుణ్ణంగా సేకరించాలని సూచించారు. ఇందులో టైం లైన్, గైడ్ లైన్స్ పాటించాలని తెలిపారు. గత 5 ఎన్నికలలో జరిగిన ఘటనల ఆధారంగా పరిశీలించాలని, మహిళా పోలీస్ సహకారాన్ని కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ నివేదికలు ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైనవని కనుక జాగ్రత్త వహించాలని తెలిపారు. వల్నరబిలిటి మాపింగ్ పై మెప్మా పి.డి. సుధాకర్, 1 టౌన్ సి.ఐ బెండి వెంకట రావు పవర్ పాయింట్ ద్వారా శిక్షణ లో వివరించారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, రెవిన్యూ, పోలీస్, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థినిపై లైంగిక దాడి

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేశారు ప్రస్తుతం పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది ఇదిలా ఉంటే అదే కళాశాలలో పని చేస్తున్న మరో వ్యక్తి కూడా బాలికను వేధించే వాడని అనుమానిస్తున్నారు ఈ విషయాన్ని పోలీసులు ఇంకా ధృవీకరించలేదు.

## గడువులోగా ఇల్లు పూర్తి కావాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

వసతులను కల్పించాలని ఆయన అన్నారు. ఇల్లు నిర్మాణాలు పూర్తిచేయడంలో జాప్యం జరగరాదని ఆయన స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులను వెంటనే అప్లోడ్ చేయాలని, నిధులు సమస్య లేనందున బిల్లుల తక్షణ చెల్లింపులకు చర్యలు తీసుకుంటామన్నారు.సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ నిర్దేశించిన లక్ష్యాల మేరకు హౌసింగు సకాలంలో పూర్తిచేయుటకు ప్రభుత్వం లక్ష్యాలను నిర్దేశించిందని, లక్ష్యాలను అధికారులు గడువులోపల పూర్తిచేయాలని తెలిపారు. నవరత్నాలు లో భాగంగా పేదలందరకీ ఇళ్ళు పథకం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాతంగా తీసుకున్నాదని అన్నారు. లబ్ధిదారులకు ఇల్లు నిర్మాణంలో వేగవంతం చేసే విధంగా అధికారులు లబ్ధిదారులకు ప్రేరణ కలిపించాలన్నారు. అధికారులు మండల స్థాయిలో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ఇల్లు నిర్మాణ లబ్ధిదారుల లోటు పాటుల వివరాలను తెలుసుకొని అధిగామించాలన్నారు. సచివాలయాల ఇంజినీరింగ్ అసిస్టెంట్ కూడా లబ్ధిదారుల ఆధ్వర్యంలో ఇల్లు నిర్మాణాలు పై సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి ప్రేరణ కల్పించాలన్నారు.లబ్ధిదారులకు నిర్మాణ దశలో ఉన్న పనులకు ఎంత మేర బిల్లుల చెల్లింపులు జరిగినవి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ఎన్.గణపతి, పలాస ఆర్ డి ఓ భరత్ నాయక్, డ్వామా పీడీ చిట్టిరాజు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చల్లా ఓబులేసు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ వి వి ఎస్ ప్రసాద్, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ నాగేశ్వరరావు, అర్బన్ సహాయ ఇంజినీర్ గణేష్, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ సిబ్బంది, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ ను ప్రభావితం చేసే అంశాలను గుర్తించండి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయని తెలిపారు. క్షేత్ర స్థాయి లో అన్ని నియోజకవర్గాల పరిధి లో భౌతికంగా పర్యటించి అన్ని వర్గాల నుండి ఓటింగ్ కు అవరోధం కలిగించే అంశాలను క్షుణ్ణంగా సేకరించాలని సూచించారు. ఇందులో టైం లైన్, గైడ్ లైన్స్ పాటించాలని తెలిపారు. గత 5 ఎన్నికలలో జరిగిన ఘటనల ఆధారంగా పరిశీలించాలని, మహిళా పోలీస్ సహకారాన్ని కూడా తీసుకోవాలని తెలిపారు. ఈ నివేదికలు ఎన్నికల నిర్వహణకు అత్యంత కీలకమైనవని కనుక జాగ్రత్త హించాలని తెలిపారు. వల్నరబిలిటి మాపింగ్ పై మెప్మా పి.డి. సుధాకర్, 1 టౌన్ సి.ఐ బెండి వెంకట రావు పవర్ పాయింట్ ద్వారా శిక్షణ లో వివరించారు. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డి.ఆర్.ఓ అనిత, రెవిన్యూ, పోలీస్, జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పక్కాగా అక్రమ ప్లానింగ్!

(మొదటి పేజీ తరువాయి)

వుంది. అదే.. సంపన్నులు నిర్మించే భారీ అక్రమ నిర్మాణాలకు మాత్రం దఫాయిదార్లుగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది. ఏదో ప్లాన్ వచ్చింది అనుకుంటే అందుకు విరుద్ధంగా బిల్డర్ తనకు నచ్చిన విధంగా నిర్మాణాలు జరుపుతూ, అదనపు అంతస్తులు వేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులకు మాత్రం కాస్త అవినీతి సొమ్ములను జేబుల్లో వేసేస్తున్నారట. కాగా, నిర్మాణం ప్లాన్ ప్రకారం జరుగుతుందా లేదా ఏమైనా నిబంధనలకు వ్యతిరేకంగా ఉందా అని ఎప్పటికప్పుడు సచివాలయం నుంచి పర్యవేక్షణ కొనసాగాలి. నిర్మాణం అనంతరం పోస్టు వెరిఫికేషన్ చేయాల్సివుంది.ఈ నిబంధనలన్నీ మాత్రం పేదోడికి మాత్రం వర్తిస్తాయట. సంపన్నులు నిర్మించే భారీ భవనాలకు మాత్రం వర్తించవన్నదే టౌన్ ప్లానింగ్ సిబ్బంది వ్యవహారశైలి చూస్తునే తెలుస్తోంది. ఇదిలా వుండగా.. అక్రమ నిర్మాణాలను నియంత్రించేందుకు కమిషనర్ సాయికాంత్ వర్మ ఏర్పాటు చేసిన బృందాలు కూడా ఈ అవినీతిలో భాగస్వామ్యమవుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పక్కా... అవినీతి ప్లానింగ్!

జోన్- 5 పరిధి 54వ వార్డు, మద్రిపాలెం,జ్యోతినగర్, డోర్ నెంబర్ 38-19-77/2, అస్సెస్మెంట్ నెంబర్ 1086250814, సర్వే నెంబర్ 69/1 కి చెందిన జి. అప్పల రాజు, ఎం. రాంజీ అనే వ్యక్తులు గ్రౌండ్, ఫస్ట్ అండ్ సెకండ్ ఫ్లోర్ భవన నిర్మాణం కొరకు జీవీఎంసీకి ప్లాన్ అప్లై చేశారు. జోన్ ఫైవ్ టౌన్ టౌలింగ్ అధికారులు బి. ఎ నెంబర్ 1086/5281/ బి/ జోన్5/ ఎంఈఎం/2022 తో జీ ప్లస్ వన్ సింగిల్ యూనిట్ కి అనుమతి తీసుకుని, ఎటువంటి సెట్ బ్యాక్స్ వదలకుండా, దర్జాగా నిర్మాణం జరుపుతుండడం విశేషం. 50వ వార్డు పరిధి మాధవధారలోని 48 నెంబర్ బస్సు నిలిపే బస్టాప్ సమీపంలో భారీ అక్రమ నిర్మాణం జరుగుతున్నా... టౌన్ప్లానింగ్ మాత్రం అవినీతి మత్తులో కూరుకుపోయి.. అటువైపు కన్నెత్తి చూడటం లేదట. సిల్ట్, గ్రౌండ్, మొదటి, రెండో అంతస్తులకు సంబంధించిన ప్లాన్ తీసుకొని.. అక్రమంగా మరో అదనపు అంతస్తు వేసేశారు. కింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకూ టౌన్ ప్లానింగ్ ఉద్యోగులకు ముడుపులు తీసుకోవడంతో... ఆ భారీ నిర్మాణం వైపు కనీసం దృష్టిసారించలేదనే వాదన బలంగా వినిపిస్తోంది.

14వ వార్డు పరిధి నరసింహానగర్ రైతుబజార్ ఎదురుగా వున్న భారీ భవనంలో అదనపు అంతస్తును అక్రమంగా నిర్మించినా అటువైపు కన్నెత్తి చూడలేదు. ఈ మూడు భవనాలపై టౌన్ ప్లానింగ్ విభాగానికి స్థానికులు ఫిర్యాదులు చేసినప్పటికీ... ముడుపులు మత్తులో వున్న అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### చేతులు మారిన రూ.ఐదేసి లక్షలు!

రాత్రి వేళల్లో అక్రమ అంతస్తులను నిర్మిస్తున్న ఆ భవన నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ సిబ్బందికి భారీ తాయిలాలు అందించారనే వాదన వినిపిస్తోంది. ఒక్కొక్క అక్రమ అంతస్తుకు దాదాపుగా రూ.ఐదేసి లక్షలు చొప్పున ఆ టౌన్ ప్లానింగ్ విభాగానికి అందించినట్టు విశ్వసనీయ సమాచారం. క్షేత్ర స్థాయి లో నియమ నిబంధనలను పాటిస్తూ... అక్రమ నిర్మాణాలను నియంత్రించాల్సిన సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు మాత్రం... అవినీతిలో కూరుకుపోతున్నట్టు ఆరోపణ వినిపిస్తున్నాయి. ఓ విధంగా చెప్పాలంటే... ప్రస్తుతం మాత్రం అవినీతి అనేది ప్లానింగ్ సెక్రటరీల నుంచే ప్రారంభమవుతుందనే వాదన వినిపిస్తోంది. ఒకప్పుడు చైన్మెన్లు నుంచి ఈ అవినీతి ప్రారంభం కాగా... ప్రస్తుతం మాత్రం ప్లానింగ్ సెక్రటరీల నుంచి ప్రారంభంకావడం విశేషం. పరిపాలనా రాజధానిగా అవతరించనున్న విశాఖలో అక్రమ నిర్మాణాల నియంత్రణకు 'గ్రేటర్' కమిషనర్ ఇప్పటికైనా దృష్టిసారించకపోతే.. ఎక్కడచూసినా.. అక్రమ ప్లానింగే దర్శనమిస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

## రాబోయేది మనందరి ప్రభుత్వామే



నక్కపల్లి, నవంబర్ 29, మేజర్న్యూస్: రాబోయేది మనందరి ప్రభుత్వామేనని జనసేన నాయకురాలు మాజీ ఎమ్మెల్సీ లక్ష్మి శివకుమారి అన్నారు.బుధవారం రాజయ్యపేట గ్రామంలో జనసేన పరిచయ వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరిని కలిశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి జనసెన పొత్తుతో అధికార పక్షానికి చెమటలు పడుతున్నాయని,మన నాయకుడుకు రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలనుండి ప్రజాదరణ ఉందనీఅన్నారు.ప్రతిఒక్కరు కష్టపడి చేయాలని,ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో రాజయ్యపేట గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు బొంది గుర్రన్న,వైస్ ప్రెసిడెంట్ పిక్కి కోదండరావు,కార్యదర్శి పిక్కి చిన్నారి,పిక్కి గోఫి,దేవరాజు,అప్పలరాజు,కోటి తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ విజయవంతం చేయాలి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళాధ్యక్షురాలు వంగలపూడి అనిత



నక్కపల్లి, నవంబర్ 29, మేజర్న్యూస్: నియోజకవర్గంలో బాబుష్యూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ,మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అనారు. బుధవారం నియోజవర్గ ముఖ్య నాయకులుతో సమావేశం నిర్వహించిన అనిత బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ విజయవంతంగా నిర్వహించాలని అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి కుటుంబానికి చేకూరే లబ్ధిని వివరించాలని అన్నారు ప్రతి కుటుంబాన్ని కార్యకర్తలు అందరూ కలిసి సందర్శించాలని ఆమె తెలిపారు. డిసెంబర్ మొదటి వారంలో లోకేష్ బాబు పాదయాత్ర నియోజక వర్గం ఉంటుందని పాదయాత్రలో ప్రతి గ్రామం నుండి కార్యకర్తలు కదలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పెద్దిరెడ్డి చిట్టిబాబు, అమల కంటే అబద్ధం,జిల్లా ప్రధాన కార్యద్రి లాలం కాశీ నాయుడు, ఏజర్ల వినోద్ రాజు,కురందాసు నూకరాజు,బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, కొప్పిశెట్టి బుజ్జి, తుంపాల నాగేశ్వరరావు, గుర్రం రామకృష్ణ, కందుల వెంకటేశ్వరరావు, అయినంపూడి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

## ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొన్న కె.కె రాజు



అక్కయ్యపాలెం, నవంబర్ 29, మేజర్న్యూస్: "ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం అని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు కొనియాడారు. "ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..." కార్యక్రమంలో భాగంగా... డిప్యూటీ మేయర్,పార్టీ మండల అధ్యక్షులు కటుమూరి సతీష్ గారు ఆధ్వర్యంలో 46వార్డు 1086258 సచివాలయం పరిధి కైలాసపురం కస్తూరినగర్-1లో 24వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో 24వార్డు 1086123సచివాలయం పరిధి గాంధీనగర్లో.. 51వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ గారు ఆధ్వర్యంలో 51వార్డు 1086286సచివాలయం పరిధి వుడాకోలని పాత ఆర్టీవో ఆఫీసు ఎదురుగా. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..." కార్యక్రమం ప్రారంభమయింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త,రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని ముందుగా సచివాలయం పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం మరియు అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్ చేసి.అనంతరం జెండా ఆవిష్కరణ చేసారు.ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయుకుడు ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు,సీనియర్ మహిళా నాయకురాలు పడాడ రమణి కుమారి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ కె.వి బాబా,పార్టీమండల అధ్యక్షులు జి.వి రమణి, కృష్ణా రావు మాస్టర్, లు పద్మావతి,దుర్గాప్రసాద్, పద్మావతి,డైరెక్టర్లు పైడి శ్రీను, దిడ్డి రమేష్ మండల కన్వీనర్లు అమర్ రెడ్డి,వసంతల అప్పారావు, 46,24, 51వార్డు నాయకులు తిరుమలరావు,దమయంతి, కె.చిన్నా,ఎన్. కృష్ణ, లావణ్య, కె.ఈశ్వరరావు, దూది నర్సింగరావు, కె.రామరావు, కె.శ్రీను, దూర్గభావని,వి శ్రీను, బాల, వరలక్ష్మి, అప్పలరెడ్డి, విజయలక్ష్మి, దేవి, శ్యామ్, రత్నం, వరలక్ష్మీ, లత, లక్ష్మణ్, రామ్మోహన్, పొన్నాడ అప్పారావు, పి.చంద్రశేఖర్, ఆర్.అప్పారావు, గణేష్, వినోద్, సాధు, భాను, సచివాలయం కన్వీనర్లు, గృహ సాధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నీడ్స్ జగనన్న పాతపట్నం నీడ్స్ తెలసన్న



మెలియాపుట్టి, నవంబర్ 29, మేజర్న్యూస్: మెలియాపుట్టి మండలం కేంద్రం లో మంగళవారం నాడు స్థానిక రెడ్డి వీధి, భాగ్యనగర్ వీధిల్లో మామిడి గుడ్డి గ్రామంలో ఏపీ నీడ్స్ జగనన్న... పాతపట్నం నీడ్స్ తెలసన్న... అనే సరికొత్త కార్యక్రమానికి మెలియాపుట్టి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి అలాగే పాతపట్నానికి గడ్డ తులసి వరప్రసాదరావు ఎందుకు కావాలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గం మొత్తం ఈ కార్యక్రమం చేస్తామని వివరించారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో పేదవారి బతుకులు మారాలంటే ప్రజలు సంతోషంగా ఉండాలంటే రైతులందరూ సుముక్షంగా ఉండాలంటే అవ్వ తాతలు అక్క చెల్లెలు సంతోషంగా ఉండాలంటే జగన్ కావాలి దళారితనం పోవాలంటే జగన్ కావాలి.. ఇవన్నీ జరగాలంటే జగన్ ఏ కావాలి అలాగే పాతపట్నానికి తులసి వరప్రసాద్ రావు ఎందుకు కావాలంటే పాతపట్నం నియోజకవర్గం లో కార్యకర్తలకు భరోసా కావాలన్నా నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే లోతు గడ్డ తులసన్న కావాలి స్థానికేతర నాయకులు వలస నాయకులు నుండి ప్రజలకు విముక్తి పొందాలంటే స్థానిక నాయకుడు లోతుగడ్డ తులసన్న కావాలి పాతపట్నం నియోజకవర్గంలో ఈసారి హేట్రిక్ కొట్టాలంటే స్థానిక నాయకుడు లోతుగడ్డ తులసన్న కావాలని ప్రజలకి వివరించారు. జై జగన్ జై తులసి బాబు నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైఎస్ఆర్సిపి నాయకులు నిద్రబంగి విజయ్ రెడ్డి, ముల్లేటి శ్రీనివాసరావు, గండేటి చిన్నారావు పాడి కృష్ణారావు పాడి వెంకటేష్, మామిడి గుడ్డి మాజీ సర్పంచ్ సవర దాలేసు,వార్డు నెంబర్లు కోదండరావు, అప్పారావు, కృష్ణారావు, రమణమూర్తి, రతన్ రెడ్డి, లింగరాజు,మొదలుగుని వారు ఉన్నారు.

## 38 లక్షలతో వెల్పులవీధి బ్రిడ్జి నిర్మాణం

### కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్ శంకుస్థాపన



అనకాపల్లి, నవంబర్ 29, మేజర్న్యూస్: పట్టణంలోని వేల్పులవీది సీతారామ కళ్యాణ మంటపం ప్రక్కన ఉన్న కాలువపై 38 లక్షలతో వంతెన నిర్మాణ పనులకు బుధవారం భూమి పూజ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిలుగా హాజరైన 83 వ కార్పొరేటర్ కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మీ రమేష్ చే శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ ప్రసన్న లక్ష్మీ రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చొరవ తో ఈ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థకు చేరుకున్న ఈ వంతెన నిర్మాణానికి మంత్రి అమర్నాథ్ సహకారం తో మోక్షం లభించిందన్నారు. అలానే ఈ వీదిలో రోడ్లు, డ్రెయినేజీ, బోర్లు, సెంటర్ లైటింగ్ పోల్స్ కూడా అమర్ నాథ్ సహకారంతో అభివృద్ధి చేయడం జరిగిందని, అందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమం లో జీవీయంసీ అధికారి ఎ.ఇ సుమిత్ర, వెల్పులవీది వైఎస్ఆర్సీపీ నాయకులు ఉగ్గిన అప్పారావు, బొండా శంకరరావు, మద్దాల రమణబాబు, వెల్పుల గణేష్, బొండా వాసు, కొంకి శ్రీరామ్మూర్తి, బుద్ద బాస్కర్, నడిశెట్టి మధు, కారుకోండ కన్నబాబు, కోన ఉమ, పేడూరి కళ్యాణ్, మేడిశెట్టి గణేష్, పెద్దలు వాకాడ బాబు, గరికి వెంకటరావు,మద్దాల ఈశ్వరరావు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 వ తేదీలోగా సవరణలు తెలపాలి

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



అనకాపల్లి, నవంబర్ 29, మేజర్న్యూస్: ఓటర్ల జాబితాలో సవరణలను డిసెంబరు 9వ తేదీలోగా తెలియజేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి రాజకీయ పార్టీలను కోరారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో గుర్తించిన తేడాలు, తప్పులను పోలింగ్ కేంద్రం వారీగా అధికారికంగా ఇవ్వాలని చెప్పారు. రాజకీయ పార్టీల వారు లేవనెత్తిన నిజమైన లోపాలను వెంటనే సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు లక్ష్మీదేవి, డిటి రవికుమార్, ఎస్ ఏ తులసీరామ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బి.శ్రీనివాసరావు (టిడిపి) పి. నాగేశ్వరరావు (బిజెపి) కే.హరినాధ బాబు (ఆమ్ ఆద్మీ) డి. సంతోష్ (కాంగ్రెస్) ఎస్.వి.వి. రామచంద్రరావు (బిఎస్పి)తదితరులు పాల్గొన్నారు.

## అవంతి కళాశాలలో భారీ అంబల పూజ



భీమునిపట్నం రూరల్, నవంబర్ 29, మేజర్న్యూస్: భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక అవంతి కళాశాలలో అంబలం పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో అవంతి శ్రీనివాస్ సతీసమేతంగా కుటుంబ సభ్యులతో పాటు స్వాములు భవానీలు ఇతర దీక్షా పరులు 1500 భక్తులు హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమం వేదపండి తులు మరియు మేల్ శాంతి పూజా విధానం భక్తులును ఆకట్టుకున్నాయి అదే విధంగా స్వామి వారి పాటలు శరణఘోషతో పూజా ప్రాంగణం మార్మోగింది అదేవిధంగా భీమిలి నియోజకవర్గంలో ఉన్న గురుస్వాములను అవంతి శ్రీనివాస్ ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం భిక్ష స్వీకరించి స్వాములకు ఫలదానం కూడా ఏర్పాటు చెయ్యగా భక్తులు సంతోషంతో మంచి పూజా కార్యక్రమం మరియు అన్నదానం ఏర్పాటు చేసిన అవంతి శ్రీనివాస్ గారిని భక్తులు ఆశీర్వదించారు ఈ పూజా కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అధికారులు హాజరయ్యారు

## శ్రీ పోలమ్మ తల్లి క్రికెట్ టోర్నీ విజేత పెదనాగమయ్య పాలెం టీమ్

### గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు

భీమునిపట్నం, నవంబర్ 29, మేజర్న్యూస్: కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, మత్స్యకారుల ఆరాధ్యదైవంగా భక్తుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే కరుణామయి శ్రీ పోలమాంబ అమ్మవారని గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 3వ వార్డు ఎగువపేట మత్స్యకారుల ఇలవేల్పు శ్రీపోలమాంబ ఉత్సవాలు ఈనెల 26 నుండి 29 వరకు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కోరాడ నాగభూషనరావు ఆర్థిక సహాయంతో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయడం అయిందని గంటా నూకరాజు అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ చివరిరోజు బుధవారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాటు చేసి విన్నర్ గా గెలిచిన పెదనాగమయ్య పాలెం టీమ్ కు షీల్డ్ తో పాటు 20 వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు. రన్నర్ గా నిలిచిన గొల్లవీధి టీమ్ కు 10 వేల రూపాయలు నగదు బహుమతి మరియు షీల్డ్ అందజేశారు. మొత్తం 68 క్రికెట్ టీమ్ లు పాల్గొన్న ఈ టోర్నీలో బెస్ట్ టీమ్ గా ఎంపికయిన సంగివలస టీమ్ కు 3 వేల రూపాయలు నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి సేవాసంఘం అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ గ్రామగ్రామాల్లో ఇలాంటి ఉత్సవాలు చేయడం వలన మనుషుల మధ్య ప్రేమ ఆప్యాయతలు మెరుగుపడతాయని అన్నారు. ఉత్సవం మొదటినుండి పూర్తిగా సహాయ సహకారాలు అందించిన మాజీ మంత్రివర్యులు, స్థానిక శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి, భీమిలి ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్ కి ప్రత్యేకమైన ధన్యవాదములు అని అన్నారు. ఎటువంటి చిన్న అవాంచనీయ సంఘటన జరగకుండా ఉత్సవాలను ఘనంగా నిర్వర్తించడంలో పోలీస్ శాఖవారు ఇచ్చిన



ప్రోత్సాహం మరువలేనిదని అన్నారు. అదేవిదంగా శానిటేషన్, మంచినీటి సరఫరా విషయంలో పూర్తిస్తాయి సహకారం అందించిన భీమిలి జోనల్ కమీషనర్ మరియు వారి సిబ్బందికి ధన్యవాదములు అని చెప్పారు. అదేవిదంగా ఎలక్ట్రికల్ సిబ్బంది కూడా ఎంతో ప్రోత్సాహం అందించారని అన్నారు. పండగ యొక్క కార్యక్రమాలను ప్రజలకు చేరవయాడంలో విలేకరులు మరియు ఎలక్ట్రానిక్ మీడియా చాలా సపోర్ట్ చేశారని అన్నారు. స్థానిక ప్రజలు మరియు ఇతరులు కూడా ఎంతో సహకారం అందించారని గంటా నూకరాజు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మైలపల్లి షణ్ముఖరావు, అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, బర్రి కొండబాబు, అల్లిపిల్లి అప్పారావు, మైలపల్లి లక్ష్మణరావు, వాసుపల్లి ఎల్లాజీరావు, కొడ సింహాద్రి వాసపిల్లి ప్రసాద్ కారిచిన్న అల్లిపిల్లి అప్పల స్వామి కారి గురుమూర్తి చింత కాయల అశోక్ మూర్తి అల్లిపిల్లి చంటి పీరిపిల్లి నాగరాజు అలిపిల్లి వేణు బాబు, వాసుపల్లి వంశీ, పీరుపిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పంట కోత ప్రయోగాలు

శృంగవరపుకోట,నవంబర్29(మేజర్‌న్యూస్):ప్రధానమంత్రి ఫసల్ /వై.ఎస్.ఆర్ పంటల భీమా యోజన లో భాగంగా వరి పంట కోత ప్రయోగాల నిమిత్తం బుధవారం మండలంలోని కాపుసోంపురం,పోతనాపల్లి గ్రామాలలో జరిగిన పంట కోత ప్రయోగాలను జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి పి .బాలాజీ పర్యవేక్షించారు. 5%ఇ%5 ప్లాట్ దిగుబడి క్రిష్ణాపురంలో 11.820



%న్ర%,కాపుసోంపురం లో 13.180%న్ర% లు సాదారణ దిగుబడి వచ్చిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర జానపద డైరెక్టర్ వాకాడ రాంబాబు,మండల గణాంక అధికారి ఎస్.ఆర్.కె రాజు, వ్యవసాయ సహాయకులు ,సుమా,కోటలక్ష్మి,వి.ఆర్.ఏ శివాజీ, నైరా వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల అన్నదానానికి అనూహ్య స్పందన

కొత్తవలస,నవంబర్29(మేజర్‌న్యూస్):మండలంలోని కొత్తవలస గ్రామానికి వెళ్లే రహదారిలో మరిడి మాంబ ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప స్వాములకు ఏర్పాటుచేసిన అన్న సమారాధన అయ్యప్పభక్తుల నుండి అనూహ్య స్పందన లభిస్తుంది .మణికంఠ సేవ పీఠం గురుస్వామి వేణు స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోజు రోజుకి స్పందన ఎక్కువ అవుతుంది పలు ప్రాంతాల



నుంచి వస్తున్న అయ్యప్ప స్వాములు భవానీలకు అన్న సమారాధన రోజుకి సుమారుగా 300 వరకు కూడా స్వాములు వచ్చి అన్న సమారాధనలో పాల్గొంటున్నట్లు గురు స్వామి వేణు తెలియజేశారు పలువురు ధన సహాయం తో మంచి రుచికరమైన వంటకాలతో అయ్యప్ప భవానీ భక్తులు బిక్ష చేస్తున్నారని అన్నారు అయ్యప్ప స్వామి అనుగ్రహం తో ఎంతమందికైనా అన్నదానం సమారాధన చేయడానికి పీఠం సభ్యులు సిద్ధంగా ఉన్నారని అన్నారు ఈ అన్నదమారాధనలో దేశపాత్రునిపాలెం గురుస్వాములు. ఎల్లపు రమణ మరియు అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన ఎంపీడీవో

బాడంగి,నవంబర్29(మేజర్‌న్యూస్):మండలంలో గల బొత్స వాని వలస గ్రామ సచివాలయంలో బుధవారం ఎంపీడీవో ఆంజనేయులు మా నమ్మకం నువ్వే జగనన్న అనే నేమ్ బోర్డ్ ను ఆవిష్కరించారు ఆ నేమ్ బోర్డులో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అన్నింటిని అందులో పొందుపరిచి ఉన్నవి ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జెసిఎస్ మండల కన్వీనర్ మరిపి శంకర్రావు గ్రామస్థాయిప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత 'జగన్'దే-ఎంపీపీ లక్ష్మి

బొబ్బిలి నవంబర్ 29:(మేజర్ న్యూస్):పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి చెందుతుందని బొబ్బిలి ఎంపిపి శంబంగి లక్ష్మి తెలిపారు.ఈ మేరకు బొబ్బిలి మండలం సి హెచ్.బొడ్డవలస గ్రామ సచివాలయ పరిధిలో వైఎస్సార్ పార్టీ జెండాను బొబ్బిలి మండల ఎంపీపీ శ్రీ శంబంగి లక్ష్మి,వేణు గోపాల నాయుడు ఆవిష్కరించారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంను ప్రారంభించారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పరిపాలనకి దిక్సూచిగా మారారని బొబ్బిలి మండల ఎంపీపీ శ్రీ శంబంగి లక్ష్మి,వేణు గోపాల నాయుడు పేర్కొన్నారు. గ్రామ సచివాలయ పరిధిలో ప్రజలకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు.ఈ సందర్భం



గా మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను తీసుకువచ్చేందుకు సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని ప్రస్తుతం సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. కులమత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు పంపిణీ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి దక్కుతుందని అన్నారు.మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే 2024లో మళ్లీ సీఎం జగనే ముఖ్యమంత్రి కావాలని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పండిక వేలంగిని, జెడ్పీటీసీ శంకిలి శాంత కుమారి,మండల పార్టీ అధ్యక్షులు ఉత్తరావిల్లి అప్పల నాయుడు ,మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదర రావు,ఎక్స్ సర్పంచ్ చొంగల రామకృష్ణ,ఎక్స్ ఎంపీటీసీ మరిపి దువ్వినాయుడు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే..

### సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ మురళి

బొబ్బిలి,నవంబర్29(మేజర్‌న్యూస్):ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందజేస్తూ,రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పరిపాలనకి దిక్సూచిగా మారారని బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణ రావు పేర్కొన్నారు. బుధవారం



మధ్యాహ్నం మున్సిపాలిటీ పరిధిలో గల గొల్లపల్లి లో ఆంధ్రప్రదేశ్ కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ముందుగా సచివాలయ పరిధిలో ప్రజలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పొందిన సంక్షేమ పథకాలు లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి రహిత పాలనను తీసుకువచ్చేందుకు సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టారని ప్రస్తుతం సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. పట్టణ పార్టీ అధ్యక్షులు చోడిగంజి రమేష్ నాయుడు మాట్లాడుతూ కులమత బేధాలు లేకుండా పార్టీలకతీతంగా రాష్ట్రంలో ప్రజలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు పంపిణీ చేసిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు.మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావాలంటే 2024లో మళ్లీ సీఎం జగనే ముఖ్యమంత్రి కావాలని తెలియజేసారు.12వ వార్డ్ కౌన్సిలర్ సావు శారద , కో ఆప్షన్ మెంబర్ తెర్లి సత్యారావు , మున్సిపల్ మేనేజర్ శివ ప్రసాద్, రెవిన్యూ ఆఫీసర్ ప్రసాద్,టిపిఆర్ ఓ జగన్మోహన్,వైసీపీ నాయకులు దమ్మా అప్పచ్చి, మండల జనార్ధన్ రావు, తుట్ట తిరుపతి, నెలివాడ సింహాచలం మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

### అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్

బొబ్బిలి,నవంబర్29:బొబ్బిలి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎస్ ఎస్ ఎస్ డిగ్రీ కాలేజీ ఆధ్వర్యంలో బుధవారం కాలేజీ లో విద్యార్థుల కు మాదక ద్రవ్యాలకు వ్యతిరేక అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విజయనగరం జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, అడిషనల్ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ ఎస్ వెంకట్రావు మరియు శ్రీ బి. సహదిత్ వెంకట్ త్రివినాగ్ అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ కలెక్టర్) హాజరైయ్యారు. ఈ కార్యక్రమం లో మాదక ద్రవ్యాల వాడకం, వినియోగం వలన కలుగు నష్టాలను అనారోగ్య సమస్యలను విద్యార్థులకు విడమర్చి చెప్పడం జరిగింది. మాదకద్రవ్యాలు మత్తు జీవితాన్ని ఏ విధంగా చిత్తు చేస్తుందో తెలపడం జరిగింది.మాదక ద్రవ్యాల వాడకం వలన చట్టపరమైన శిక్షల గురించి వివరించారు. అంతే కాకుండా మాదక మాదకద్రవ్యాల కు అలవాటు పడిన యువత లో నేరప్రవృత్తి అనేది ఏ విధంగా ఏర్పడుతుందో మాదకద్రవ్యాలనుంచి ఏ విధంగా బయటపడాలో సూచించారు. ఇప్పటికే మాదక ద్రవ్యాల కు అలవాటు పడిన యువతను తల్లి దండ్రు లు కాలేజీ యాజమాన్యాలు గుర్తించి అటువంటి వారి గురించి టోల్ ఫ్రీ నెంబర్14500 కు సమాచారం తెలపాలన్నారు.అవగాహనా సదస్సు అనంతరం కాలేజీ నుండి కాంప్లెక్స్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో కాలేజీ ఫౌండర్ రౌతు రామూర్తి , కాలేజీ కరెస్పాండంట్ వాసుదేవరావు ప్రిన్సిపాల్ మోహన రావు మరియు ఇతర అధ్యాపకులు, ఎస్ఇబి ఎస్. ఐ. చిన్నం

# నేడు గీతనాపల్లి గ్రామంలో గడప, గడపకుమన ప్రభుత్వం కార్యక్రమం...



వంగర,నవంబరు29(మేజర్‌న్యూస్) నేడు గురువారం నాడు వంగర మండలంలో గీతనాపల్లి గ్రామంలో ఉదయం 8 గంటలకుగడప,గడపకు మనప్రభుత్వం కార్యక్రమంప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో శశి భూషణరావు తెలిపారు.స్థానికశాసన సభ్యులు కంబాల జోగులు అద్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ యు. సురేష్ ముఖర్జీ,జెడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శనరావు పాల్గొన్నట్లు తెలిపారు. గడప,గడప కార్యక్రమానికి అందరూ అధికారులు పాల్గొనాలని ఆయనకోరారు.



## సూర్య విజయనగరం

## రాగి పంటపై రైతులకు అవగాహన కలిగించేందుకు కృషి

### ఏడి మజ్జి శ్యామసుందర్

బొబ్బిలి నవంబర్ 29:(మేజర్ న్యూస్):మండలంలోని అలజంగి గ్రామంలో రబీ పంటలో రాగి పంట విస్తీర్ణం పెంచుటకు తీసుకోవలసిన వివిధ పద్ధతులను బుధవారం రైతులకు వివరించారు.ఈ మేరకు వ్యవసాయ శాఖ ఏడి మజ్జి శ్యామసుందర్ మాట్లాడుతూ రబీ లో రాగి పంటను వేసుకోవలసిన



గా రైతులకు అవగాహన కల్పించడం జరిగినందని చెప్పారు. అదేవిధంగా ఈ సీజన్లో నిర్వహించబోయే ధాన్యం కొనుగోలు వ్యవస్థ మీద రైతులకు అవగాహన కల్పించి దాన్ని కొనుగోలు మీద రైతులకు వివరించడం జరిగినది. క్వింటాల మద్దతు ధర 2183 రూపాయలు చొప్పున కొనుగోలు చేయాలని అదేవిధంగా రైతు గోనిసంచి పెట్టుకొన్నచో బస్తాకి 3.39 పైసలు ఇవ్వడం జరుగునని హమాలీ ఖర్చు కింద 17 పైసలు క్వింటాలుకు మరియు ట్రాన్స్పోర్ట్ కింద టన్నుకి 250 రూపాయలు చొప్పున పౌరసరఫరాల సంస్థ చెల్లించెదరని రైతులకు వివరించడం జరిగినది. అదేవిధంగా ధాన్యం తోలే వాహనాలకు విధిగా జిపిఎస్ పరికరం ఉండాలని కూడా రైతులకు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతు సోదరులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు పెంట లత మరియు వేణుగోపాల్ పాల్గొన్నారు.

## గురు స్వాములకు ఘన సన్మానం

బొబ్బిలి,నవంబర్29(మేజర్‌న్యూస్):బొబ్బిలి శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ సన్నిధాన గురుస్వాములు పాలూరి శంకరరావు. పిరిడి వెంకటరావు గురుస్వాములకు బుధవారం ఉదయం అయ్యప్ప స్వామి ఆలయ సన్నిధానంలో అయ్యప్ప మాల ధారణ స్వాములు అంతా కలిసి ఘనంగా సన్మానించారు.గత 35 రోజులుగా అయ్యప్ప స్వాములు పడిపూజ, అంబలం పూజ,పటం పూజలు నిర్వహిస్తూ ప్రతిరోజు అన్న ప్రసాద వితరణ చేపడుతూ ఉన్నారు. గురు స్వాములు ఇరువురు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్ష కాలంలో స్వాములు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, బ్రహ్మచర్యం స్వీకరించి నిత్యం అయ్యప్ప



స్వామి నామస్మరనతో నిరంతరం స్వామివారి సేవలు చేయాలన్నరు .అయ్యప్ప మాలదారులు దీక్ష పూర్తి చేసుకుని స్వామి దర్శనానికి వెళ్లవలసి ఉంటుందని తెలిపారు. అనంతరం అంబలాలను నిర్మించే పందిరిపల్లి చిన్న స్వామిని కూడా స్వాములు సన్మానించారు. ఈ కార్యక్రమంలోపిరిడి సతీష్, మురళి, గంగాధర్, శ్రావణ్ కుమార్ పట్నాయక్, రాంబార్ కి జగన్ 150 మంది స్వాములు పాల్గొన్నారు.

---

## సూర్య పార్వతీపురం

## ఆలయ నిర్మాణానికి భూమి పూజ-ఎమ్మెల్యే జోగారావు

పార్వతీపురం,రూరల్,నవంబర్29(మేజర్‌న్యూస్):మండలంలోని గోపాలపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణభగవంతుని ఆలయానికి సంబంధించి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.



గ్రామస్తుల కోరిక మేరకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆలేరు నిర్మాణం సంబంధించి భూమి పూజ కార్యక్రమంబుధవారం జరిగింది. గోపాలపురం గ్రామానికి చెందిన యాదవ కులస్తులు మరియు గ్రామస్తులు కలిసి ఉమ్మడిగా శ్రీకృష్ణా ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. భూమి పూజ చేసిన అనంతరం ఎమ్మెల్యే తనవంతుగా ఆలయ నిర్మాణానికి కొంత నగదును ఆర్థిక సహాయం గా అందజేశారు. గ్రామస్తులంతా ఏకతాటిపై ఉండి ఆలయ నిర్మాణానికి త్వరగా పూర్తి చేస్తామని గ్రామ సర్పంచ్ రవాణా తెలిపారు.

## చిరుధాన్యాలు కొనుగోలు కేంద్రం ప్రారంభం

పార్వతీపురం,నవంబరు29:రైతులు తమ పంటలను రైతుభరోసా కేంద్రాల ద్వారా మద్దతు ధరకు అమ్ముకోవాలని జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు తెలిపారు.బుధవారం సంగంవలస రైతుభరోసా కేంద్రంలో చిరుధాన్యాలు కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈకార్యక్రమంలో జాయింటు కలెక్టరు మాట్లాడుతూ రైతు సంక్షేమం కొరకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు కావలసిన సేవలన్నింటిని అందిస్తున్నదని తెలిపారు. రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పించింది, రైతుల సమక్షంలో గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం మరియు చిరుధాన్యాలు (రాగులు, జొన్నలు మొదలగునవి) కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏరైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా, దళారులు లేక మధ్యవర్తులు మరియు మిల్లర్ల చేతిలో మన రైతన్నలు నష్టపోకూడదనే ఉద్దేశంతో ధాన్యం మరియు చిరుధాన్యాలు ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తున్నదని తెలిపారు. ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకొని ధాన్యం, చిరుధాన్యాలను మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లయి జిల్లా మేనేజరు దేవుళ్ల నాయక్, జిల్లా సప్లయి అధికారి శివప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, గ్రామ సర్పంచ్ బడే చిట్టినాయుడు,రైతులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ కీలకం..

**-చిత్తశుద్ధి, క్రమశిక్షణ ఎదుగుదలకు మూలం.**

**-గిరిజన వసతి గృహ సంరక్షకులు కృష్ణమోహన్**

పార్వతీపురం,నవంబర్29(మేజర్‌న్యూస్) వ్యక్తి వికాసానికి ఎదుగుదలకు చదువు అత్యంత అవసరమని చదువు లేనివాడు వింత పశువు అన్న చందాన సమాజంలో రాణించలేడని గిరిజన సంక్షేమ పోస్ట్మెట్రిక్ వసతి గృహ సంరక్షకులు టి కృష్ణమోహన్ అన్నారు. విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ వయసు కీలకమైనదని ఆ దశలోనే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని మనిషి జ్ఞానము పరిపక్వత ఆ వయసులోనే పరిణితి చెందుతాయని ఆ సమయంలో ఏ విద్యార్థి చిత్తశుద్ధి క్రమశిక్షణ కలిగి చదువుపట్ల ధ్యాస పెంచుకుంటాడో జీవితంలో ఉన్నత స్థితికి చేరుకుంటారని అన్నారు. బుధవారం ఉదయం పట్టణంలోని గిరిజన సంక్షేమ పోస్ట్ మెట్రిక్ వసతి గృహంలో విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సమాజంలో కులమత బేధాలు సమసి పోయాయని గతం మాదిరి కాకుండా పోటీ పరీక్షలలో షెడ్యూల్ జాతుల విద్యార్థులకు కూడా విపరీతమైన పోటీ ఎదుర్కోవలసి ఉన్నందున విద్యా



రంగంలో వచ్చిన అధునాతన విధానాలను అందిపుచ్చుకొని గమ్యాలు చేరుకోవాలని ఆశించారు.రంగుల ప్రపంచానికి అలవాటు పడకుండా నిజాయితీగా కష్టపడి తమ జీవితాన్ని రంగుల మాయం చేసుకోవాలని తెలిపారు. తన మీద ఆధారపడ్డ కుటుంబాలకు భరోసా కల్పించే విధంగా అవకాశాలు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.కొత్త పాత విద్యార్థుల సంఘీభావానికి ఫ్రెషర్స్ డే వంటి కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయని విద్యార్థులంతా అన్నదమ్ములుగా మెలిగి సంఘీభావంతో ఉండాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన ప్రసంగాలు పెద్దలను ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థుల కల్చరల్ ప్రోగ్రాము అందరిని కట్టిపడేసాయి. విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ తమ ఉనికి ఉన్నతికి పెద్దలు చేసిన ఉపన్యాసాలు ఎంతగానో బాగున్నాయని వారి సూచనలు మేరకు నడుచుకొని భవిష్యత్తులో మంచి అవకాశాలు పొంది అధికారుల మనసు గెలుచుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ బాలురి వసతి గృహ సంరక్షకులు చిరంజీవిరావు పిడి విద్యార్థులు తదితరులు పాల్గొని ఆనంద సమయాలను పంచుకున్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ఓటర్లకు అవగాహన కల్పించాలి

పార్వతీపురం,నవంబర్29(మేజర్‌న్యూస్) సాధారణ ఎన్నికల సన్నదతలో భాగంగా ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్లపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు.జిల్లాలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఓటింగు



మిషను ప్రదర్శన సెంటర్లకు జిల్లా ఎన్నికల అధికారిచే నియమించబడిన అధీకృత అధికారుల శిక్షణా తరగతులను జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో జిల్లా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామ చంద్ర రావు నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగు మిషను, వివి పాట్ పనితీరు, ఓటు వేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పంచుటకు జిల్లా ఎన్నికల కార్యాలయం మరియు రిటర్నింగ్ అధికారి ప్రధాన కార్యాలయం లేదా రెవెన్యూ సబ్-డివిజన్ అధికారుల వద్ద శాశ్వత సెంటర్లు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొబైల్ ప్రదర్శన వ్యాన్ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.శిక్షణ పొందిన అధికారులు ప్రదర్శన సెంటర్లకు వచ్చే ఓటర్లకు ఓటింగు విధానంపై అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి వాహనానికి షెడ్యూలు ఇవ్వడం జరుగుతుందని, షెడ్యూలు ప్రకారం ఆయా గ్రామాలలో ముందుగా ప్రచారం చేయాలని, అందుకు గ్రామంలో బూత్ లెవల్ అధికారులు, సచివాలయ సిబ్బంది సహకారం తీసుకోవాలని తెలిపారు.

# వ్యాధి నిరోధక టీకాలు పక్కాగా వేయాలి-డిఐఓ జగన్మోహనరావు

పార్వతీపురం రూరల్,నవంబర్29 మేజర్ న్యూస్: వ్యాధినిరోధక టీకా లను ప్రతి ఒక్క శిశువుకు తప్పనిసరిగా వేయాలని ఈ కార్యక్రమాన్ని బలోపేతం చేసే దిశగా వైద్యారోగ్యశాఖ చర్యలు చేపడుతున్నదని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు అన్నారు. డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్(ఆర్ఆర్ టి) డాక్టర్ డి. వంశీ రత్నకుమార్ తో కలసి చర్చివీది లో గల పిహెచ్సి కేంద్రాన్ని ఆకస్మికంగా బుధవారం సందర్శించారు. అక్కడ వైద్య సిబ్బంది తో సమీక్షించి ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ఐదేళ్ళ లోపు పిల్లలు ఎంతమంది, టీకా నిర్వహణ ఏ మేరకు పూర్తయినదీ,ఆన్లైన్ నమోదు శాతం వివరాలపై ఆరా తీశారు. ముఖ్యంగా పట్టణ శివార్లలో,తాత్కాలిక జీవనం,వలస జీవనం గడిపే నివాసాల పై దృష్టి సారించింది అక్కడ పిల్లలకు టీకా ఏ మేరకు వేయడం జరిగిందో అర తీశారు.



అదేవిధంగా ఓపి నిర్వహిస్తున్నప్పుడు,క్షేత్ర స్థాయిలో గానీ దద్దుర్లుతో కూడిన జ్వరం,ఎక్యూట్ ఫ్లాసిడ్ పెరాలస్(%ూఫీ%) మొదలగు ఆరోగ్య సమస్యలు గుర్తిస్తే వెంటనే జిల్లా ఇమ్యునైజేషన్ విభాగానికి తెలియ జేయాలన్నారు.వెంటనే వారి పరీక్షల నమూనాలను విశాఖ సర్వేలెన్స్ విభాగానికి పంపించడం జరిగిందన్నారు. తట్టు,రుబెల్లా నియంత్రణ ధ్యేయంగా వైద్యారోగ్య శాఖ కృషి చేస్తుందన్నారు. సకాలం లో పిల్లలకు టీకాలు వేయాలని,టీకా కేంద్రాల్లో ఏఈఎఫ్ఐ కిట్ తప్పనిసరి అని అన్నారు. అనంతరం వారు పిల్లల గృహ సందర్శన చేసి ఏ మేరకు టీకా వేయడం జరిగిందో తనిఖీ చేశారు.పిపి యూనిట్ లో వ్యాక్సిన్ నిల్వలు పరిశీలించారు. వైద్యాధికారి డాక్టర్ ఎం. మనోజ్ఞ ,సూపర్ వైజర్ జయగౌడ్,వైద్య సిబ్బంది ఉన్నారు.

## డిసెంబర్1న ప్రపంచ ఎయిడ్స్ దినం

### ఇన్చార్జి డిఎంహెచ్వో భాస్కరరావు

పార్వతీపురం,నవంబర్29(మేజర్‌న్యూస్) ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకొని డిసెంబర్ ఒకటవ తేదీన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జిల్లా ఇన్చార్జ్ డిఎం హెచ్వో డి భాస్కరరావు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ నుండి ఎన్జీవో హెూం వర్క్ స్వచ్ఛంద సేవా సంస్థలు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి,పాజిటివ్ నెట్వర్క్ విభాగాలు ఇతర అధికారులతో కలిసి హెచ్ఐవి నివారణపై అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రారంభించనున్నారని ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి అందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హెచ్ఐవి నివారణ పట్ల అవగాహన ర్యాలీలను జిల్లా వ్యాప్తంగా చేపట్టనున్నట్లు తెలిపారు.

## బిఎల్ఓ రిజిస్టర్ ను పూర్తి చేయాలి

### పీవో కల్పనకుమారి

సీతంపేట నవంబర్ 29, (మేజర్‌న్యూస్)బిల్ ఓ లు గా విధులు నిర్వహిస్తున్న వారు బి ఎల్ ఓ రిజిస్టర్ ను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఐటిడిఏ పీవో అన్నారు. బుధవారం నాలుగు మండలాల బి ఎల్ ఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఓటరు జాబితాలో తప్పులు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఓటు తొలిగించేటప్పుడు



నిబంధనల ప్రకారం తొలగించాలని అన్నారు. వలస వెళ్లిన వారి ఓట్ల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కొత్తగా ఇంకా ఎవరైనా ఓటు నమోదు చేయవలసి ఉంటే వారిని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్లు, డీటీలు, ఎన్నికల సిబ్బంది, బి ఎల్లు ఓ పాల్గొన్నారు.

## యువతకు వజ్రాయుధం కావాలి

### జనసేన నాయకులు వంగలి

పార్వతీపురం,రూరల్,నవంబర్29(మేజర్ న్యూస్): కొత్తగా ప్రభుత్వం నుండి ఓటు హక్కును పొందుకుంటున్న ప్రతి యువతీ యువకులు వారి వారి ఓటును రానున్న ఎన్నికల్లో వజ్రాయుధంగా ఉపయోగించుకోవాలని, ప్రలోభాలకు లోను కాకుండా నిష్పక్షపాతంగా వారి ఓటు హక్కును మంచి పాలనందించే నాయకులకు వేసి గెలిపించాలని జనసేన నాయకులు వంగలి దాలి నాయుడుఅన్నారు. రాష్ట్రంలో అరాచక పాల సాగుతుందన్న విషయం అక్షరాస్యతులైన యువకులు గ్రహించాలని సూచించారు.బుధవారం మండలంలోని పలు కళాశాలలో ఆయన పర్యటించి విద్యార్థులకు ఓటు యొక్క విలువను వివరించారు. మంచి భవిష్యత్తు లభించాలంటే ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకుంటేనే అది సాధ్యమని అలాగే శాంతి భద్రతలు పరిరక్షించడం మహిళలకు గౌరవం ఉద్యోగ అవకాశాలు మెరుగుపడాలంటే ఇదంతా ఒక్క ఓటుతోనే సాధ్యమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటు హక్కు కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని అలాగే ఓటు వేసేటప్పుడు నిర్లక్ష్యం చేయకుండా స్వచ్ఛందంగా ఓటును ఉపయోగించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఆ పార్టీ నాయకులు ఉన్నారు.



# త్వరితగతిన ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేయాలి

- పెద్దూరులో జగనన్న కాలనీ పరిశీలించిన ఆర్డీవో ప్రమీల
- జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన నవరత్నాలు పేదలంద రికీ ఇళ్ళు కార్యక్రమంలో భాగంగా త్వరిత గతిన పక్కా గృహాలు నిర్మాణంకు చర్యలు చేపట్టాలని పాలకొండ రెవెన్యూ డివిజన ల్ అధికారి ఎం ప్రమీల అన్నారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలోని జగనన్న కాలనీలో నిర్మాణము చేపడు తున్న పక్కాగృహాలను బుధ వారం కురు పాం గృహనిర్మా ణశాఖడిఇఇ పట్లాసింగి మోహనరావు తదితర అధికారులతో కలి సి పరిశీలిం చారు. ఈసందర్భంగా పక్కా గృహాల నిర్మాణంపై మండల గృహ నిర్మాణ శాఖ అధికా రులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరంమండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గృహ నిర్మాణశాఖ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెం ట్లతో నిర్వహించిన సమావేశంలో ఆర్డిఓ ప్రమీల మాట్లాడారు.జగనన్న కాలనీల్లో తాగునీరు, విద్యుత్, రహదా రులు, కాలువలు వంటి మౌలికవసతులు కల్పించ డం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి,గృహ నిర్మాణశాఖ ఏఈ వంగపండు అఖిల్ నాయుడు వర్క్ ఇన్స్పెక్టర్లు మరిశర్ల భాస్కర రావు తదితరులు పాల్గొన్నారు.

# సాధికార బస్సుయాత్రకు అధిక సంఖ్యలో తరలి వెళ్లిన శ్రేణులు

పలుగ్రామాల్లో సర్పంచులు ఆధ్వర్యంలో తరలివెళ్లిన నాయకులు కార్యకర్తలు



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: కురుపాములో బుధవారం నిర్వహిం చిన సామాజిక సాధికార బస్సు యాత్రకు మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఆయా గ్రామాల సర్పంచులు ఆధ్వర్యం లో గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు ఆటోలు,మోటార్ సైకిళ్ళతో సామాజిక సాధికార బస్సుయాత్ర విజయవంతం చేసేందుకు తరలించారు. నాగూరు గ్రామ పంచాయతీ నుంచి సర్పంచ్ కేతిరెడ్డి శిరీష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతిరెడ్డి కూర్మినాయుడు, కేతిరెడ్డి అచ్యుతరావు,అక్కేన వెంకట నాయుడు,బొచ్చ తాతబాబుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు. అదేవిధంగా గరుగుబిల్లి గ్రామం నుంచి పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి,రావుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వర రావు(మహేష్), ఉద్దవోలు గ్రామపంచాయతీ నుంచి బాణా ల సురేష్, బురద వెంకటాపురం గ్రామంనుంచి సర్పంచ్ బొత్స లక్ష్మి, గ్రామ పం చాయతీ నుంచి బోను చంద్రశేఖరరావు(చంద్ర) ల ఆధ్వర్యంలో కార్యక్రమమును జయప్రదం చేసేందుకు అధిక సంఖ్యలో నాయకులు కార్య కర్తలు తరలివెళ్లారు.

# పవర్ లిఫ్టింగ్ పోటీల్లో జరాకి బంగారు పతకం

- అభినందించిన గురాన అయ్యలు



విజయనగరం టౌన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్: బెంగళూరులో ఈ నెల 22 తేదీ నుండి 26 తేదీ వరకు జరిగిన 28వ జాతీయ బెంచ్‌ప్రెస్ ఛాంపియన్‌షిప్ లో విజయనగరానికి చెందిన ఎస్.జరా 69 కేజీల మహిళా విభాగంలో 90 కేజీల బరువు ఎత్తి బంగారు పతకం సాధించారు. ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు బుధవారం ఆమెను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# 19 నుంచి 21 తేదీ వరకు మహిళా కబడ్డీ పోటీలు



విజయనగరం టౌన్, నవంబర్ 29, మేజర్‌న్యూస్: డిసెంబర్ 19, 20, 21 తేదీలలో రాష్ట్రస్థాయి మహిళ ఆహ్వానపు కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు డిప్యూ టీ మేయర్ కోలగట్ల శ్రావణి, కబడ్డీ అసోసియేషన్ మహిళా ప్రతినిధులు వెల్లడిం చారు. ఈరోజు మహిళా పార్కులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోటీలు వివరాలను ప్రకటించారు. డిసెంబర్ 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రోజులపాటు మహిళా పార్కులో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలను నిర్వహించనున్నామన్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి నియోజకవ ర్గంలో ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఉంటారని, అందుకు భిన్నంగా నగరం లో మహిళలతో ప్రత్యేకించి రాష్ట్ర వ్యాప్తంగా కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు మహిళా కమిటీ నిర్ణయించిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 10 టీములు పాల్గొనే అవకాశం ఉందని అన్నారు. గెలుపొందిన విజేతలకు నగదుతో పాటు అవార్డుల రూపేణా బహుమతులను అందజేస్తామని తెలిపారు. పోటీలకు విచ్చేసిన టీముల కు అన్ని సదుపాయాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మహిళా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ వాణిశ్రీ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మ కంగా కబడ్డీ పోటీలను నిర్వహించనున్నామని తెలిపారు. కేవలం మహిళలు మాత్ర మే పాల్గొని ఈ కబడ్డీ పోటీలు ప్రత్యేకతను సంతరించుకోనుందని చెప్పారు. మహిళా కమిటీ ప్రతినిధులు మహిళా కబడ్డీ అసోసియేషన్ ప్రతినిధులు ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, వరలక్ష్మి, కనకమహాలక్ష్మి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ కాంపెయిన్

- వారం రోజుల్లో 10628 అభ్యంతరాలు అందాయి
- రాజకీయ పక్షాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



విజయనగరం బ్యూరో, నవంబరు 29, మేజర్‌న్యూస్: డిసెంబర్ 2,3 తేదీలలో ప్రత్యేక కాంపెయిన్ జరుగుతుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. బుధవారం రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలెక్టర్ సమ్మరీ రివిజన్ పై సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిసెంబర్ 2,3 తేదీలలో బూత్ స్థా యి లో స్పెషల్ కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 10 నుం డి సాయంత్రం 5 గంటల వరకు బి.ఎల్.ఓ లు బూత్ వద్ద ఉంటారని, బి.ఎల్.ఎ లు వెళ్లి జాబితాలను సారి చూసుకోవాలని తెలిపారు. ఈ నెల 22 నుండి 28 వరకు వారం రోజుల్లో ఫారం 6 లు చేర్పుల కోసం 3516 , ఫారం 7 తొలగిం పుల కోసం లు 3433 , ఫారం 8 లు కరెక్షన్ కోసం 3679 మొత్తం 10628 దరఖాస్తులు అందాయని తెలిపారు. 18, 19 ఏళ్ళ వయసుగల ఓటర్ల తక్కువ సంఖ్యలో ఉన్నందున 17 ఏళ్ళు నిండిన వారందరినీ ఓటర్లు గా చేర్పించేందుకు అన్ని కళాశాలల ప్రిన్సిపల్స్ తో వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడడం జరిగిందని తెలి కిపారు. వారి నుండి స్పందన బాగుందని తెలిపారు. ఓటర్ల కు 1 లక్ష 3 వేల ఎపిక్ కార్డులను జేనేరేట్ చేయడం జరిగిందని, ఇప్పటికే చాలా వరకు డిస్పాచ్ చేసామని తెలిపారు. ఈ సమావేశం లో డి.ఆర్.ఓ అనిత, ఈ.ఆర్.ఓ లు వెంకటేశ్వర రావు, దొర, వై.సి.పి నుండి రొంగలి పోతన్న, టి.డి.పి కి చెందిన కిమిడి నాగార్జున, ఐ.వి.పి రాజు, ఆప్ పార్టీ నుండి దయానిధి, బి.ఎస్.పి నుండి సోములు , కాంగ్రెస్ నుండి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి ఉచిత వైద్య సేవలు అభినందనీయం

-సామాజిక సేవ ప్రతి ఒక్కరిలో కలగాలి
-వెంకట పద్మ ఫౌండేషన్ ద్వారా సేవ కార్యక్రమలు చేయడం శుభపరిణామం



విజయనగరం కలెక్టరేట్, నవంబర్ 29, మేజర్‌న్యూస్: వెంకట పద్మ ఫౌండేషన్ ద్వారా ప్రముఖ చిన్నపిల్లలు వైద్య నిపుణులు డాక్టర్ ఎం.వెంకటేశ్వరావు దంపతులు పేద ప్రజలకు సేవలు అందించడం అభినందనీయం అని రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. బుధవారం వెంకట పద్మ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ కార్యాలయం, వెంకటపద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద చిన్నారులు కోసం రూపొందించిన 20 ఉచిత బెడ్స్ ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు గా ఎం.వెంకటేశ్వరావు , పద్మ కుమారి దంపతులు వారి వృత్తికే పరిమితం కాకుండా ఎన్నో ఏళ్ళుగా రోటరీ క్లబ్ ద్వారా, వెంకట పద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవ కార్యక్రమలు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. వచ్చే ఏడాది లో రోటరీ గవర్నర్ గా ఎం. వెంకటేశ్వరావు బాధ్యతలు చేపట్టనున్న తరుణం లో కార్యాలయం ప్రారంభించడం, ఈ కార్యాలయం ద్వారా అనేక సేవ కార్యక్రమలు చేయాలి అని ఆలోచన చేయడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. అలాగే వెంకట పద్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేద చిన్నారులు కోసం 20 ఉచిత బెడ్స్ ని ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందించాలి అనే ఆలోచన రావడం శుభపరిణామం అని తెలిపారు. ఇలాగే మరిన్ని మంచి కార్యక్రమలు నిర్వహించాలి అని ఆకాక్షించారు. అనంతరం వైద్యులు వెంకటేశ్వరావు మాట్లాడుతూ పేద చిన్నారులు కోసం ఉచిత బెడ్స్ ని ఏర్పాటు చేయాలన్న ఆలోచన ఎప్పటినుండో ఉంది అని, ఇప్పుడు అది కార్యరూపం దాల్చింది అని తెలిపారు. జనరల్ వార్డు లో 12 బెడ్స్ వైద్యం, బెడ్స్ ఉచితంగా ఉంటాయి అని, మందులు రక్త పరీక్షలుకి మాత్రమే తల్లిదండ్రులు డబ్బులు కట్టుకోవాల్సి ఉంటుంది అని తెలిపారు. అలాగే ఐ.సి.యు., ఎన్.ఐ.సి.యు. లో ఎనిమిది బెడ్స్ ఉచితముగా అందించడం జరుగుతుంది అని వీటి ఖరీదు ఒక్క బెడ్ రోజుకి ఆరు వేలు వరకు ఉన్న వాటిని కూడా ఉచితం గా అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ రెండింటికి సంబంధించి తల్లిదండ్రులు యంత్ర పరికరాలు ఖర్చు 1500 రోజుకి, మందులు, రక్త పరీక్షలు కోసం డబ్బులు కార్చుపెట్టుకోవాల్సి వస్తుంది అని తెలిపారు. రోటరీ గవర్నర్ గా వచ్చే ఏడాది బాధ్యతలు తీసుకుంటున్న తరుణం లో వచ్చే ఏడాది చేయాల్సిన సేవ కార్యక్రమలు గురుంచి ఈ ఏడాది నుండే కార్యచరణ చేయాలి అని కార్యాలయం ప్రారంభించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమం డిప్యూటీ స్పీకర్ స్వామి గారి చేతులు మీదుగా చేసుకోవడం చాలా ఆనందంగా ఉంది అని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రోటరీ సభ్యులు పాల్గొని డాక్టర్ వెంకటేశ్వరావు దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రబాబుతోనే రాష్టాభివృద్ధి సాధ్యం



గరివిడి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి జరు గుతుందని విజయనగరం జిల్లా టీడీపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం గరివిడి పట్టణం లైపు కాలనీలో బాబు షూరిటీ.. భవిష్యత్తుకు గ్యారం టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మినీ మేనిఫెస్టో కరప త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ చంద్రబా బునాయుడు మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకం రాష్ట్ర మహిళలకు అన్ని విధాలుగా అలంబనగా నిలుస్తుందని అన్నారు. ప్రతీ మహిళకు రూ.1500 ఆర్థిక సహాయం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు వంటి ఉచిత పథకాలతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయ న్నారు. కచ్చితంగా ఈ పథకాలు రాష్ట్ర మహిళా లోకాన్ని ఆకట్టుకుంటాయని, వారిని ఆదుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, వెంపడాపు రమణ మూర్తి, మహంతి రమణ మూర్తి,తూట శ్రీను, టేకు నరసింగరావు,ఒట్టికాయల సత్యం, వైగాల సత్యం,పాపినాయుడు, పద్మ, రామరత్నం, తుమ్మగంటి గోవింద, జనసేన నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో రైతు బిడ్డ అనిపించుకున్న మన సిరమ్మ

జై జవాన్ జై కిసాన్ అన్న మన సిరమ్మ



విజయనగరం రూరల్, నవంబర్ 29, మేజర్‌న్యూస్: బాడంగి మండలం, వాడా డ గ్రామం లోబుధవారం గొట్టాపు రామారావు, మరిపి గాంధీ వారు తన పంట పొలాల్లో వరి కోతలు కోస్తున్న సందర్భంగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మరియు వై.యస్. ఆర్. సీ పీ. జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు కుమా ర్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ) రైతులతో మమేక మయ్యారు. వరి పంట కోసి, తాను స్వయంగా ట్రాక్టర్ ను నడుపుతూ, రైతులతో కలిసి భోజనం చేస్తూ రైతుల యొక్క కష్ట, సుఖా లను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో తోట వాసు, జాకీర్ హుస్సేన్, రామ క్రిష్ణ, గొట్టాపు శివ, గంట సతీష్, జగదీష్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసి చూపించిన జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకుందాం

వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్



మునగపాక, నవంబర్ 29, మేజర్‌న్యూస్: అభివృద్ధి చేసి చూపించిన ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలం దరి పైన ఉందని అనకాపల్లిజిల్లా వైసిపి అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. బుధవారం చూచుకొండ సచివాలయంలో ఆంధ్రాకి జగన్ మోహన్ రెడ్డి ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చి య్య నాయుడు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ కబుర్లు చెప్పడం కాకుండా అభివృద్ధి చేసి చూపించడమే కాకుండా ఆధారాలతోసహ జరిగిన అభివృద్ధిని సచి వాలయంలో బోర్డు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణ గ్రామ సర్పంచ్ దొడ్డి వెంకట సూర ప్పారావు, చూచుకొండ ఎంపిటిసి కాండ్రేగుల్ కిరణ్, చూచుకొండ పిఏసిఎస్ పర్స న్ ఇన్చార్జి పెంటకోట హరే రామ, మండల జేసిఎస్ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు, సచివాలయ కన్వీనర్లు పెంటకోట అప్పలనాయుడు, మరియు గ్రామ పెద్దలు, సంక్షేమ పథకాల లబ్ధిదారులు ,వాలంటీర్లు, గృహసారథులు, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో రాజశేఖర్ రెడ్డి గారి విగ్ర హం సమీపంలో ఏర్పాటు చేసినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

# పరుగు పందెం విజేతలకు బహుమతులు



అరకులోయ, నవంబర్ 29, మేజర్‌న్యూస్: విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సి టీ క్రాస్ కంట్రీ పది కిలోమీటర్ల పరుగు పందెం పోటీల్లో గెలుపొందిన విద్యార్థుల కు బుధవారం బహుమతులు ప్రధానం చేశారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంధ్రా యూనివర్సిటీ క్రాస్ కంట్రీ పది కిలోమీటర్ల ఈవెంట్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఎన్. విజయ్ కుమార్ ఆదేశాల మేరకు పరుగు పందెం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన కళాశా లల విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, డాక్టర్ సిహెచ్. రామకృష్ణ ఆధ్వర్యంలో ఏపీ డైరెక్టర్ వై. శ్రీనివాస్, బుల్లయ్య కళాశాల పిడి గౌరీ శంకర్, స్థానిక పీడీలు ఎస్. సంధ్యారాణి, ఎస్. అప్పారావు పర్యవేక్షణలో పోటీలు జరిగాయి. పరుగు పందెం పోటీలలోని విజేతలకు ఫిజికల్ డైరెక్టర్స్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సాలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ఎం. హరీష్ గోల్డ్ మెడల్ అందుకోగా, భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎస్వీఎల్ఎంఎస్ కు సిల్వర్ మెడల్ లభించింది. వి. కృష్ణా డి ఆర్ ఎల్ బి కళాశాల కాంస్య పతాకం గెలుచుకుంది. అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఛాంపియన్షిప్ గెలుచుకోగా, విశాఖపట్నం ఏబీఎన్ డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఎల్. మేరీ గ్రేసీ, వి. జ్యోతి దుర్గ స్వరూప్ సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల విద్యార్థిని దివ్య దుర్గా చేతన మహిళా ఛాంపి యన్షిప్ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో స్థానిక డిగ్రీ కళాశాలల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ కె. పుష్ప రాజ్, పట్టాసి. చలపతిరావు, ఎన్ఎస్ఎస్ పిఓలు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి, పీడీలు ఎస్. అప్పారావు, ప్రసాద్ నారాయణ, లక్ష్మ ణ్, పి టి కె. రామరాజు, స్పోర్ట్స్ కోచ్లు సూరిబాబు, రాజబాబు, కొండల స్వామి, శ్రీను, మాధవరావు, కళాశాల లైబ్రరీయన్ వి. కామేశ్వరరావు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కబాడ్డీ పోటీలకు మరుపాక మోడల్ స్కూల్ విద్యార్థి



రావికమతం, నవంబర్ 29, మేజర్ న్యూస్: జాతీయ స్థాయి అండర్ 17 కబాడీ పోటీలకు మండలంలో మరుపా క మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపికయ్యా రు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో ఉమ్మడి విశాఖ జిల్లా తరఫున మ రుపాక మోడల్ స్కూల్ కు చెందిన పసుపులేటి అరుణ్ కుమార్ చిత్తూరు జిల్లా చౌడేపల్లి లో జరిగిన అండర్ 17 కబడ్డీ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు దీంతో 2024 జనవరి 7 వ తేదీన తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి లో నిర్వహించనున్న జాతీయస్థాయి అండర్ 17 కబడ్డీ పోటీలకు ఎంపిక చేశా రు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అరుణ్ కుమార్ ను పాఠశాల సిబ్బంది విద్యార్థులు బుధవా రం అభినందించారు. జాతీయస్థాయి పోటీలలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పసుపాం గ్రామంలో మన ఊరిలో జనవాణి



పూసపాటి రేగ, నవంబర్ 29, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల నియోజవర్గంలో పూసపాటిరేగ మండలంలో పసుపాం గ్రామంలో శ్రీమతి లోకం మాధవి ఇంటింటి జనసేన జనంలోకి బుధవారం తీసుకెళ్ళారు. జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలను జనసేన పార్టీ యొక్క మేనిఫెస్టోను జనాలకు వివరించారు. ఆయా గ్రామాలలో డిగ్రీ చదువుకున్న నిరుద్యోగులకు ఉన్నారు మరియు రోడ్లు, కాలువలు, వీధి దీపాలు సరిగా లేవని, పథకాలు అమలు తీరులో అధికార వైసిపి ప్రభుత్వం పక్షపాతి తీరు వ్యవహరిస్తుందని ప్రజలు వాపోయారు వచ్చే ఎన్నికల్లో ప్రస్తుత అధికార వైసిపి ప్రభుత్వానికి పొరపాటున కూడా ఓటు వేయమని ప్రజలు వాపోయారు. శ్రీమతి లోకం మాధవి మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగా పనితీరు అసలేమీ బాగాలేదని అర్హులైన లబ్ధిదారులకు పథకాలు చేరటం లేదు, వితంతువులకు వృద్ధులకు పెన్షన్లు రావటం లేదు. మెరుగైన పరిపాలన సామాజిక న్యాయం జనసేనతోనే సాధ్యమని ప్రతి ఒక్క కుటుంబాన్ని నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ నిష్పక్షపాతంగా సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుడివాడ జమరాజు, ధనంజయ్ . గుడివాడ శేఖర్. రెడ్డి సురేష్. బోనుల నర్సింగరావు. ఓమ్మి శ్రీను. కిలారి రమేష్. కోట రాజారావు. ఉమ్మి మణికుమార్. కంది సంతోష్. వాళ్లే వెంకటేష్. ఓమ్మి పద్మ. ఓమ్మి ఝాన్సీ. తాత నాయు.డు. ఓమ్మి నరేష్. వాళ్లే సురేష్. ఓమ్మి రామరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేతలకు సత్కారం



అరకులోయ, నవంబరు 29, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ మాజీ రాజ్యసభ సభ్యుడు కెవిపి. రామచంద్ర రావు, కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత సభ్యుడు ఎం. ఎం. పల్లంరాజులను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదివాసి మహిళా విభాగం చైర్పర్సన్, అరకులోయ నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట. శాంతకుమారి ఘనంగా బుధవారం సన్మానించారు. హైదరాబాదులో ఆమె సీనియర్ నాయకుల ను వారి నివాస గృహాల్లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలు కప్పి సత్కరించారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆదివాసీ బిడ్డ పాచిపెంట. శాంతకుమారి ఎన్నికల ప్రచార కార్యక్రమం ముగియడం పట్ల సీనియర్ నాయకులతో భేటీ అయ్యారు.

# నాగవరంలో బాబుసురిటి, భవిష్యత్ గారంటీ



మునగపాక, నవంబర్ 29, మేజర్‌న్యూస్: ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మునగపాక మండలంలో నాగవరం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రావు మాట్లాడుతూ రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, చంద్రబాబు నాయు డు జనసేన అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల ను ప్రజల్లోకి సమిష్టి కృషితో తీసుకు వెళ్లడమే ధ్యేయంగా పనిచేయాలని కోరారు ప్రజలకు వివరించడం ద్వారా మన ఉమ్మడి మేనిఫెస్టో ప్రజలకు లబ్ధి చేకూరుతు ందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మొల్లేటి సత్యనారాయణ. మం డల ఐటీడీపీ ఇన్చార్జ్ శరగడం యోగి నాగేశ్వరరావు, బూతు ఇంచార్జ్ మొగ్గ సత్య. సతీష్.నాయుడు. రమేష్ .పెదరాయుడు .తదితరులు తెలుగుదేశం పార్టీ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి



భోగాపురం, నవంబర్ 29, మేజర్‌న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గ ప్రజలకు సంతోషాలతో ఉండాలని వారికి అన్నదాత సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ జనసేన పార్టీ కార్యాలయం గ్రౌండ్స్ లో జనసేన పార్టీ నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీమతి లోకం మాధవి, ప్రసాద్ దంపతులు అయ్యప్పస్వామి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్వాములు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు.

# జీవీఎంసీ 2వ వార్డు నమ్మివాని పేట గ్రామంలో జోనల్ కమిషనర్ బి రాము గారు పర్యటించారు



తగరపువలస, నవంబర్ 29, మేజర్‌న్యూస్: గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను స్థానిక నాయకులు నమ్మి మాధవరావు, చిల్లా సూర్యనారాయణ గారు, కరగాని అప్పలరాజు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను వివరించారు. వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ శిల్లా వంశీ రెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి, భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కృషితో గ్రామంలో అనేక సమస్యలు పరిష్కరించారని, అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, ఇంకా కొన్ని పనులు చేయవలసి ఉందని అవి కూడా చేసినట్లయితే ఈ ప్రభుత్వానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతతో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు నమ్మి శ్రీరామ్, నమ్మి అప్పలనాయుడు, నమ్మి సింహాచలం, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మేలు చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వండి



గొలుగొండ, నవంబర్ 29, మేజర్‌న్యూస్: మేలు చేసే ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని వైసిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత కోరారు. బుధవారం కృష్ణదేవిపేట పంచాయతీలో ఏపికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగాపాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపిపి మణికుమారి, సచివాలయల కన్వీనర్ పాణిశాంతారావు, వైస్ ఎంపిపి ఆదినారాయణ, పందిరి సత్యంనాయుడు, నాయకులు గిరిబాబు, ఎంపిడిఒ దేవిడ్‌రాజు పాల్గొన్నారు.

## ఉపాధి నిధులతో ఉద్యాన పంటలు ప్రోత్సహించాలి

### - ఏపిడి మణికుమార్



రావికమతం, నవంబర్ 29, మేజర్‌న్యూస్: మండలంలో ఉపాధి నిధులతో వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఉద్యానవన పంటలు పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఏపీడి జె మణికుమార్ తెలియజేశారు ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సిబ్బంది సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సంవత్సరం అయినందున ఉపాధి హామీ పథకంలో చేపట్టే పనులకు సంబంధించి ప్రతిపాదనలో డిసెంబర్ 15 నాటికి ప్రతి ఒక్క ఫీల్డ్ అసిస్టెంట్ అందజేయాలని ఆదేశించారు. ఈ ఏడాది మండలంలో 500 ఎకరాల్లో ఉద్యానవన పంటలు జీడి మామిడి, నిమ్మ సపోటా తదితర రకాల సాగుకు సంబంధించి లక్ష్యంగా తీసుకున్నామన్నారు భూమి అభివృద్ధి పనులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు ఎస్సీ ఎస్టీ వర్గాలకు 100 రోజుల పని కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కాశి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవస్థల్లో సమూల మార్పులు తెచ్చిన జగన్!

### - స్వర్ణయుగాన్నితలపిస్తున్న వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీపాలన
### - అన్నింటా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకే పెద్దపీట




గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తదుపరి వ్యవస్థల్లో సమూల మార్పులు తెచ్చారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలునాయుడు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడిచిన నాలుగున్నరేళ్లలో పాలనలో అందించిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలకు వివరించడానికి ప్రతిష్టాత్మకంగా బుధవారం మాజీ ఉప ముఖ్య మంత్రి కురుపాం శాసన సభ్యులు పాముల పుష్ప శ్రీవాణి,పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని తోట పల్లిలో పత్రికా విలేకరుల సమా వేశమును నిర్వహిం చారు. ఈసందర్భంగా పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ముత్యాలునాయుడు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు జగన్మోహన్ రెడ్డి పాలనలోని రాజ్యాధికారం దక్కిందని వెనుకబడిన వర్గాల ప్రజలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందారన్నారు. ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో జిల్లాలు విధాలుగా అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తోనే సంక్షేమ ము అభివృద్ధి సాధ్యమన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయం లో జిల్లాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని వివరించారు. కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు పాముల పుష్పశ్రీవాణి మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక సాధికార దిశగా ముందుకు వెళుతుందన్నారు. విధముగా ప్రజా సంకల్ప యాత్రలో ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కటి అమలు చేయడం జరిగిందన్నారు. పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన ఘనత జగన్ కే దక్కుతుం దన్నారు.జగన్ సీఎం గా బాధ్యతలు స్వీకరించిన తరువాత పేదల కోసం విద్య వైద్య రంగాలను సమూలంగా ప్రక్షాళన చేసి అధునాతనంగా తీర్చిదిద్దారన్నారు ఇప్పుడు ప్రతి పేద కుటుంబం మంచి విద్యను మంచి వైద్యాన్ని పైసా ఖర్చు లేకుండా అందుకుంటు న్నాయని ఈ సందర్భంగాగుర్తు చేశారు.ఈసమావేశంలో సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొర, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల సమ న్వయకర్త వైవిసుబ్బారెడ్డి, పార్లమెంటు సభ్యులు గొట్టేటి మాధవి,బెల్లాన చంద్రశేఖర్, శాసనసభ్యులు శ%శీ%బంగి వెంకట చినఅప్పలనాయుడు, అలజంగి జోగారావు,కంబాల జోగులు, స్వాతిరాణి, మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు తదితరులు ఉన్నారు.

## నేడు రావుల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

### - సర్పంచ్ మహేష్ వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో ఈనెల 30వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరము నిర్వహిస్తున్నామని గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) తెలిపారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా రాగోలు జెమ్స్ హాస్పిటల్ కు చెందిన వైద్యులు ఉచితమె గా వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వ హించనున్నారని పేర్కొన్నారు. గ్రామంలోని శ్రీ సత్యసాయి బాబా మందిరం ఆవరణలో ఉచిత మెగా వైద్య శిబిరమును గ్రామానికి చెందిన పీఎంపి వైద్యులు మరియు,ఆశయ హెల్పింగ్ హాండ్స్ సహాయ సహకా రాలతో నిర్వహించడం జరుగుతుందని సర్పంచ్ మహేష్ తెలిపారు.ఈవైద్య శిబి రంలో వైద్యులు సూచనలు మేరకు ఆపరేషన్ లు అవసర మయ్యే వారికి రాగోలు జెమ్స్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చేయనున్నామని ఏరియా మేనేజర్ కె రమేష్, అసిస్టెంట్ మేనేజర్ పి రాజేశ్వర రావు,పిఆర్ఓ అరసాడ రాజులు తెలి పారు. రావుపల్లి గ్రామంతో పాటు కొత్తూరు, కొత్త పల్లి, గరుగుబిల్లి, గ్రామాలకు చెందినవారు ఉచిత మెగా వైద్య శిబిరమును

## దేవాలయాల నిర్మాణాలు వేగవంతం



గొలుగొండ, నవంబర్ 29, మేజర్‌న్యూస్: ప్రస్తుతం గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని టీటీడీ అసిస్టెంట్ ఇంజనీర్ మురళీ కఅష్ణ తెలిపారు. బుధవారం గొలుగొండ మండలం ఏఎల్ పురం గ్రామంలో కామాక్షి అమ్మవారి ఆలయ నిర్మాణానికి పార్కింగ్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని గ్రామాల్లో ఆలయాల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ జి.నవీన్, వై.దినేష్, ఎం.అజయ్‌తో పాటు వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షురాలు లోచల సుజాత, ఎంపిటిపి చింతల బుల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

## సీతారామ ఆలయ నిర్మాణానికి భూరి విరాళం



రావికమతం, నవంబర్ 29, మేజర్‌న్యూస్: మండలంలో తట్టబంద పంచాయతీ బలిజ పాలెంలో నిర్మిస్తున్న సీతారామ ఆలయ నిర్మాణానికి విశాఖపట్నం కి చెందిన సుంకర భాస్కరరావు భూరి విరాళం అందించారు బుధవారం పంచాయతీ సర్పంచ్ గోకి వాడ రమణ కోరిన మేరకు భాస్కరరావు ఒక లక్ష 16 వేల రూపాయలు ఇదే పంచాయతీకి చెందిన దాట్ల సుదర్శన్ రాజు 50 వేల రూపాయలు విరాళంగా అందజేశారు.

## ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ కు అధికారికంగా స్థలము అప్ప గింత

### - రవాణాశాఖ అధికారులకు అప్పగించిన రెవెన్యూ అధికారులు
### - దస్త్రాలను ఆర్టీవో మల్లికార్జున్ రెడ్డికి అందించిన తహసిల్దార్



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ కు అవసరమైన దాదాపు 5 ఎకరాలకు సంబంధించిన దస్త్రాలను జిల్లా రవాణాశాఖ అధికారి సి మల్లికార్జునరెడ్డికి మండల తహసిల్దార్ గేదెల వెంకట జనార్దన్ అప్పగించారు. ఈ మేరకు బుధవారం మండల తహసిల్దార్ కార్యాలయంలో పార్వతీపురం మన్యం జిల్లా రవాణాశాఖ అధికారులకు అప్పగించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామ సమీపంలోని గతంలో అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలములు పంపిణీ నిమిత్తం భూమిని సేకరించారు. అయితే ఇళ్ల స్థలములకు కేటాయించగా మరికొంత భూమి ప్రస్తుతం ఖాళీగా ఉంది. ఈమేరకు గతంలో పార్వతీపురం రవాణాశాఖ అధికారులు ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ నిమిత్తం ఐదు ఎకరాల స్థలమును కేటాయించాలని కోరుతూ రెవెన్యూ శాఖ అధికారులకు ప్రతిపాదనలను అందజేశారు. రవాణాశాఖ అధికారులు అందజేసిన ప్రతిపాదనల మేరకు జిల్లా అధికారుల అనుమతితో ఆటోమేటిక్ డ్రైవింగ్ ట్రాక్ కు నాగూరు గ్రామంలో ఐదు ఎకరాల స్థలమును కేటాయిం చడం జరిగిందని మండల తహసిల్దార్ గేదెల వెంకట జనార్దన్ తెలిపారు. ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు పార్వతీపురం మన్యం జిల్లా రవాణా శాఖఅధికారి సి మల్లికార్జున్ రెడ్డికి అప్పగించా మని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపతహసిల్దార్ పెల్లూరి సత్యలక్ష్మి కుమార్, పార్వతీ పురం ఆర్టీవో కార్యాలయ ఏవో జి సీతారాం, ఎం వి ఇన్స్పెక్టర్ లు జి సత్యనారాయణ,బి కాశీరాంనాయక్, మండల సర్వేయర్ బి శ్రీనివాసరావు, ఆర్ ఐ మండంగి కృష్ణ తదితరులు ఉన్నారు.

## జిల్లాలో లక్ష్యానికి మించి ఫిష్ ఆంధ్ర యూనిట్లు ఏర్పాటు

### జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లాలో లక్ష్యానికి మించి ఫిష్ ఆంధ్ర యూనిట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని ఆయా మండలాల్లో68 మినీ ఫిష్ ఆంధ్ర యూనిట్లు లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించిందని అయితే 72 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.అదేవిధంగా కురుపాము,సీతానగరం మండలాల్లో పది లక్షల రూపాయలుతో ఫిష్ ఆంధ్ర యూనిట్లను ఏర్పాటు చేశామన్నారు. 20 లక్షలు రూపాయలు వ్యయంతో గుమ్మలక్ష్మీపురంలో ఫిష్ ఆంధ్ర యూనిట్ లను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా పాలకొండకు సంబంధించి కొత్తూరులో 50 లక్షల రూపాయల వ్యయంతో యూనిట్ ను ఏర్పాటు చేశామన్నారు.జిల్లాస్థాయిలో భామిని మండలానికి సంబంధించి హిరమండలంలో దాదాపు కోటి రూపాయలు వ్యయముతో ఫిష్ హబ్బును ఏర్పాటు చేశామన్నారు.ఆయా మండలాలకు చేపలను ఫిష్ హబ్బు నుండి సరఫరా చేయడం జరుగుతుందన్నారు. సీతంపేట ఐటిడిఏ పరిధిలో దాదాపు 454 చెరువుల్లో ఉన్నాయని ఇందులో 393 చెరువుల్లో 11 లక్షల 57 వేల చేప పిల్లలను విడుదల చేశామన్నారు. అదేవిధంగా 110 సాగునీటి చెరువుల్లో 10 లక్షల 5వేల 142 చేప పిల్లలను విడుదల చేశామన్నా రు.తోటపల్లి ప్రాజెక్టులో పదహారు లక్షల 20వేలు, వెంగళరాయసాగర్ ప్రాజెక్టులో 7,94,000 చేప పిల్లలను విడుదలచేశామన్నారు. ఈసమావేశంలో పార్వతీపురం మత్స్య శాఖ ఎఫ్ డి ఓ వై శ్రీదేవి, మత్స్య సహకార సంఘం నాయకులు దాసరి లక్ష్మణరావు,ఫిషరీస్ అసిస్టెంట్ నందివాడ శ్రీకాంత్ లు ఉన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి



మాకవరపాలెం, నవంబర్ 29, మేజర్‌న్యూస్: మాకవరపాలెం మండలం జెడ్.గంగవరం పంచాయతీలో వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంపిడిఒచ సీతామహాలక్ష్మీ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అన్ని శాఖల పరిధిలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి ఆయా శాఖల అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంగల వెంకటరమణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ శివ, ఎంఈఓపిఎస్ ఎన్.మూర్తి, వైద్యాధికారి సీతా రామలక్ష్మి ఆర్ డబ్ల్యు ఎస్ జే ఈ శివ ఏపీఎం చినబాబు వ్యవసాయ అధికారులు హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

## ఆసపత్రిలో ప్రసవం సుఖవంతం

చింతపల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: నెలలు నిండిన గర్భిణీ రేపు లో ప్రసవం ప్రమాదమని ఆసపత్రి ప్రసవం సుఖవంతమై చింతపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారనీ డాక్టర్ కొర్ర. సౌమ్య అన్నారు. తప్పనిసరిగా ఆసుపత్రికి రావాలని పిలుపునిచ్చారు బుధవారం అంతర్ల గ్రామంలో నిండిన గర్భిణీలకు వి. ధనలక్ష్మి సందర్శించారు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు ప్రసవం కోసం ఆసపత్రకి వెళ్లాలన్నారు.

## కదముతొక్కిన కురుపాం..వెళ్లి విరిసిన చైతన్యం

### - సాధికార బస్సు యాత్రకు అధిక సంఖ్యలో తరలి వెళ్ళిన కార్యకర్తలు
### - జైజగన్ నినాదాలతో హొరెత్తిన బైక్ ర్యాలీ



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: కురుపాంలో సామాజిక చైతన్యం వెల్లి విరిసింది. జైజగన్ నినాదాలతో బైక్ ర్యాలీ హొరెత్తింది. బైకులు,ఆటోలు తదితర వాహనాలతో కురుపాం వెళ్తున్న సమయంలో "జగనే కావాలి-జగన్ రావాలి" నినాదాలతో హొరెత్తించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గడిచిన నాలుగు న్నరేళ్ల పాలనలో అందించిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించడానికి ప్రతిష్టాత్మకంగా బుధవారం మాజీ ఉపముఖ్య మంత్రి కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు పాముల పుష్ప శ్రీవాణి,పార్వతీపురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజులు ఆధ్వర్యంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమానికి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మరియు మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు,ఉమ్మడి జిల్లాల జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీ నాయుదులు ఆధ్వర్యంలో మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్య కర్తలు తరలి వెళ్లారు.సంక్షేమ పాలన తెలిపేలా నిర్వహిస్తున్న సామాజిక సాధికార బస్సు యాత్ర కార్యక్రమమును జయ ప్రదం చేసేందుకు మండల పరిధిలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,గ్రామసచివాలయ కన్వీనర్లు, గృహసారదులు, హాజరు అయ్యేలా ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు చర్యలు చేపట్టారు.

## సామాజిక సాధికార బస్సు యాత్రలో చోడవరం అగ్రస్థానంలో ఉండాలి

### ప్రభుత్వ విప్ ధర్మశ్రీ



రావికమతం, నవంబర్ 29, మేజర్‌న్యూస్: మూడవ విడత సామాజిక సాధికార యాత్రలో భాగంగా ఈనెల ఐదున చోడవరం నియోజకవర్గం లో కొనసాగు తుందని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తెలిపారు మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు ఇంటి వద్ద బుధవారం నిర్వహించిన మండల వైఎస్ఆర్సిపి క్రియాశీలక సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఈనెల 5 మంగళవారం ఉదయం రోలుగుంటలో బస్సు యాత్ర ప్రారంభమవుతుందన్నారు ఈ సందర్భంగా పత్రిక విలేఖరుల సమావేశం అనంతరం బైకు ర్యాలీతో యాత్ర ప్రారంభమై కొత్తకోట చేరుకుంటుందన్నారు . ఇక్కడ హై స్కూల్లో నాడు నేడు పథకంలో భాగంగా నిర్మాణమైన పాఠశాల భవనాలను మంత్రుల బృందం పరిశీలిస్తుందని తెలిపారు అక్కడినుంచి మేడివాడ రావికమతం మీదుగా మధ్యాహ్నం మూడు గంటలకు బుచ్చయ్యపేట మండలం వడ్డాది లో బహిరంగ సమావేశం ఏర్పాటు చేసామన్నారు. ఈ సమావేశానికి ప్రతి పంచాయతీ నుంచి 300 మంది పార్టీ పట్ల నిబద్ధత కలిగిన అభిమానులు తీసుకురావాలని కోరారు. బహిరంగ సభ పూర్తి అయ్యేవరకు ఉండగలిగే వారిని మాత్రమే తీసుకురావాలని సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలకు ఈ బస్సు యాత్ర కీలకమని దీనిని విజయవంతం చేయగలిగితే ఎన్నికలలో సులువుగా గెలవగలమని ధీమా వ్యక్తం చేశారు ఈ దృష్ట్యా ప్రతి ఒక్క కార్యకర్త వినాయకునికి నిష్ఠ తో తొలి పూజ చేసిన విధంగా రానున్న ఎన్నికల సమరానికి నాందిగా దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలా రాజు మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు కంచి పాటి జగన్నాథరావు ఆసరి వాసు గోవిందరావు గుమ్మడి సత్యదేవ వైస్ ఎంపీపీ దంట్ల వెంకటరమణ శీలం శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## స్వమిత్వ ద్వారా ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కులు

### పంచాయితీ కార్యదర్శి భాస్కరరావు వెల్లడి



గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: వైయస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద ప్రజల ఆస్తులకు స్వమిత్వ ద్వారా శాశ్వత హక్కులు కల్పించడం జరుగుతుందని గొట్టివలస గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి భాస్కర రావు అన్నారు.మండల పరిధిలోని గొట్టివలస గ్రామపంచాయతీ సర్పంచ్ బోను ఛంద్రినాయుడు అధ్యక్షతన బుధవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి భాస్కరరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఎప్పటినుండో ఇల్లు ఉన్నప్ప టి కి అధికశాతం ఆ ఇల్లుకు సంబంధించిన ఎటువంటి దస్తావేజులు లేవన్నారు.ఈ మేరకు ప్రస్తుతం స్వమిత్వ ద్వారా గ్రామ సచివాలయ అధికారులు ఇల్లును పరిశీలించిన అనంతరం ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంటి హక్కు లకు సంబంధించిన దస్తావేజు లను అందజేయడం జరుగు తుందన్నారు. గ్రామపంచా యతీ సర్పంచ్ చంద్రినాయుడు మాటా డుతూ గ్రామపంచా యతీలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను బకాయి లను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామసచివాల య సిబ్బంది రెడ్డి కుంతి, గంట జనార్ధన నాయుడు, అంగ న్వాడి వర్కర్ చింతల పద్మా వతి,వాలంటీర్లు బోను రత్నకుమారి,బోను కరుణకుమారి,బోను దిలీప్ కుమార్, చుక్కల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియవ్యవసాయ విధానాలుకు ధృవీకరణ

### - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణ అధికారి డాక్టర్ మూలప్రతాపరెడ్డి



గరుగుబిల్లి,నవంబర్ 29, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టా త్మకంగా చేపట్టిన డాక్టర్. వై.ఎస్.ఆర్. పొలంబడి - మేలైన వ్యవసాయ విధానాలు గత 15 వారాలుగా సంతోష పురంలో బుధవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇందులో భాగంగా సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ధృవీకరణ కార్యక్ర మాన్ని పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి సంతోషపురం రైతుభరోసా కేంద్రం పరిధిలో 32 మంది రైతులు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో పండించిన వరి పంటలను రాష్ట్రసేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల ధృవీకరణ అధికారి డాక్టర్ మూల ప్రతాపరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతోమాట్లాడి వారు చేపట్టిన పద్ధతులను అడిగి తెలుసుకున్నారు.వారియొక్క క్షేత్రాలకు వెళ్లివారు అమలు చేసిన సేంద్రియ వ్యవసాయ విధానాలు క్షుణ్ణంగా పరిశీలించి మట్టి నమూనాలు మరియు ధాన్యం పంట నమూనాలను సేకరించారు. బెంగుళూరులో గల ప్రయోగశాలలో ఈ నమూ నాలుకు పరీక్షలు నిర్వ హించి అందులో గలరసాయన అవశేషాలను గుర్తిస్తామని, రసాయన ఎరువులు మరియు పురుగుమందుల అవశేషాలు లేవని నిరూపణ అయ్యాక మాత్రమే రైతుల పంటలకు సేంద్రియ ధృవీకరణ పంట లుగా ధృవీకరణ స్కోప్ గుర్తింపు ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గుమ్మలక్ష్మం పురం వ్యవసాయ శాఖ ఏడిఏ అలజంగి నిర్మలా జ్యోతి మాట్లాడుతూ రైతులకు సేంద్రియ వ్యవసాయ విధానా లపై అవగాహన కల్పిస్తున్నా మని, ధృవీకరణ పొందిన రైతుల పంటలకు గిట్టుబాటు ధర దొరుకుతుందని, రాష్ట్ర, దేశీ, విదేశీ మార్కెట్ లో ఎక్కడైనా ఈ ఉత్పత్తులు విక్రయించు కోవచ్చని అందువల్ల అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారిని రేగిడి విజయభారతి మాట్లా డుతూ సేంద్రియ ధృవీకరణ మరియు వైఎస్ఆర్ పొలంబడీ కార్యక్రమాన్ని చేపట్టడం శుభప్రదమన్నారు.దీనిద్వారా రైతులకు ఎంతో ఉప యోగమని,ఈకార్యక్రమాన్ని సేంద్రియ వ్యవసాయ విధానా లపై అనుభవంగా మాభూమి విత్తన మరియు సేంద్రియ వ్యవసాయ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ –తోటపల్లి వారి ద్వారా చేపట్టుటకు నిర్ణయిం చామన్నారు.ఈధృవీకరణ కార్యక్రమం చేయడం ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులకు మేలు జరుగు తుందని విజయభారతి తెలిపారు.ఈకార్యక్రమంలో జట్టు సిబ్బంది మార్కొండ నూ కంనాయుడు,విఏఏ హరీష్, దత్తి వెంకటనాయుడు, వెలమల పోలినాయుడు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు

## మత్స్యకారుల అభివృద్ధికి పలు పథకాలు అమలు

గరుగుబిల్లి, నవంబర్ 29, మేజర్‌న్యూస్: గంగపుత్రుల సంక్షేమానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో కృషి చేయడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా పలు పథకాలు మంజూరు చేయడం జరుగుతోందని జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంలో ఫిష్ ఆంధ్ర యూనిట్ ను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగు న్నరేళ్ళలో రాష్ట్ర బడ్జెట్లో మెరుగైన రీతిలో మత్స్య కారుల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు.ఒకవైపు చేపల వేటను ప్రోత్సహిస్తూ మరోవైపు మంచి జీవనోపాధి కల్పించ డంతో పాటు నాణ్యమైన మత్స్య ఉత్పత్తులను వినియో గదారులకు అందించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. నాణ్యమైన చేపలను వినియోగదారులకు అందుబా టులో ఉంచాలన్న ఉద్దేశంతో ఫిష్ ఆంధ్ర యూనిట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కలిశెట్టి శ్రీనివాసరావు, మత్స్య సహకార సంఘం నాయకులు దాసరి లక్ష్మణరావు,ఎఫ్ డి ఓ వై శ్రీదేవి,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రౌతు రామి నాయుడు,నల్ల శ్రీరాములు నాయుడు, తుమ్మగుంట



త్రినాధరావు,తుమ్మగుంట శ్రీరా ములునాయుడు,ముగిది సింహాచలం నాయుడు, ముగిది పోలినాయుడు, పాతినపోలీసు,చీకటి నాగభూషణరావు, ఫిషరీ స్‌అసిస్టెంట్ నందివాడ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.